స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States



Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls
E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.



సంపుటి : 23 | సంచిక : 130 | ది.27-7-2024 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం..

**● ప్రజల నుంచి సలహాలు, సూచనల స్వీకరణ ● విస్తృత సంప్రదింపులు, అఖిలపక్ష భేటీ తర్వాతే నూతన చట్టం ● సమస్యల అధ్యయనానికి పైలెట్ ప్రాజెక్టుగా ఓ మండలం ఎంపిక ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,జూలై 26 (వార్తాప్రభ) :** ధరణితో తలెత్తుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారానికి మరింత లోతుగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. భూ సమస్యలు నానాటికీ ఎక్కువవుతుండడంతో సమగ్ర చట్టం రూపొందించాల్సి ఉందన్నారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన శుక్రవార సాయంత్రం ధరణి సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఒకప్పుడు గ్రామ స్థాయిలోనే అందుబాటులో ఉండే రికార్డులు చట్టాల మార్పుతో క్రమంగా మండల కేంద్రానికి, తర్వాత జిల్లా కేంద్రానికి, రాష్ట్ర స్థాయికి వెళ్లిపోయాయన్నారు. గతంలో భూ సమస్యల పరిష్కారానికి అప్పీలు చేసుకునే అవకాశం ఉండేదని గుర్తు చేశారు. ధరణితో గ్రామ, మండల స్థాయిలో ఏ సమస్యకు పరిష్కారం లేకుండాపోయిందని, సమస్త అధికారులు జిల్లా కలెక్టర్‌కు అప్పజెప్పారన్నారు. అక్కడ కూడా సమస్య పరిష్కారం కావడం లేదని, కలెక్టర్లు తీసుకునే ఏ నిర్ణయాన్ని ప్రశ్నించే అవకాశం లేకుండా ధరణిని రూపొందించారన్నారు. ఈ నేపథ్యంలో భూ సమస్యల పరిష్కారానికి విస్తృతస్థాయి సంప్రదింపులు చేపట్టాలని, ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించాలని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే అఖిలపక్ష భేటీ ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలతో సమగ్ర చట్టం తీసుకురావల్సి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భూదాన్, పోరంబోకు, బంచరాయి, ఇనాం, కాందిశీకుల భూముల సమస్యలున్న ఓ మండలాన్ని ఎంపిక చేసుకొని, అక్కడ ఎదురవుతున్న సమస్యలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక రూపొందిస్తే ఆ సమస్యలపైనా పూర్తి స్పష్టత ఏర్పడుతుందన్నారు. అవసరమైతే వీటన్నింటిపై శాసనసభలో చర్చ చేసి తుది నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మాజీ మంత్రి జానా రెడ్డి, ధరణి కమిటీ సభ్యులు కోదండరెడ్డి, సునీల్ కుమార్, రేమండ్ పీటర్, మధుసూదన్, సీసీఎల్ఏ నవీన్ మిట్టల్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శులు వేముల శ్రీనివాసులు, సంగీత సత్యానారాయణ, అజిత్ రెడ్డి పాల్గొన్నారు.

# 'కుంకీ' ఏనుగుల కోసం కర్ణాటక ప్రభుత్వంతో చర్చిస్తాను -ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్




**విజయవాడ,జూలై 26 (వార్తాప్రభ) :** ఏనుగుల వల్ల పంటలు ధ్వంసంపై అటవీశాఖ ఉన్నతాధికారుల సమావేశంలో చర్చించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్తూరు, పార్వతీపురం జిల్లాల్లో ఏనుగులు పంటలను ధ్వంసం చేయడం, జనావాసాల్లోకి రావడం వల్ల ప్రజల్లో ఆందోళన కలుగుతోందని దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అటవీ శాఖ ఉన్నతాధికారులకులకు దిశానిర్దేశం చేశారు. శుక్రవారం సాయంత్రం అటవీ శాఖ ఉన్నతాధికారులతో అరణ్యభవన్ పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఏనుగుల వల్ల రైతులకు వస్తున్న సమస్యలను పవన్ కళ్యాణ్ ప్రస్తావించారు. చిత్తూరు, పార్వతీపురం జిల్లాల నుంచి రైతులు, ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. పొలాల్లోకి, నివాస ప్రాంతాల్లోకి వచ్చే ఏనుగుల గుంపును తిరిగి అడవుల్లోకి పంపించేందుకు అటవీ శాఖ దగ్గర కుంకీ ఏనుగుల కొరత ఉందని అధికారులు తెలిపారు. కర్ణాటకలో కుంకీ ఏనుగులు ఉన్నాయన్నారు. కనీసం అయిదు ఈ తరహా ఏనుగులను కర్ణాటక నుంచి తెచ్చుకోగలిగితే సమస్యను నివారించవచ్చు అన్నారు. పవన్ కళ్యాణ్ స్పందిస్తూ 'స్వయంగా కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంతో కుంకీ ఏనుగుల గురించి చర్చిస్తాను. వారికి మన సమస్యను వివరిస్తాను. ఆ రాష్ట్రం నుంచి ఆ తరహా ఏనుగులు తీసుకు వచ్చేందుకు కృషి చేద్దాము' అన్నారు. వన్య ప్రాణులు రాకుండా విద్యుత్ ఫెన్సింగ్ వేసుకొనే విధానాలు విడిచిపెట్టేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అది చట్ట ప్రకారం నేరమని కూడా తెలియచేయాలన్నారు.

# చదువుల తల్లికి మంత్రి లోకేష్ ఆర్థిక సాయం

**● వ్యక్తిగత నిధుల నుంచి ట్యూషన్ ఫీజు అందజేత**



**అమరావతి,జూలై 26 (వార్తాప్రభ) :** లోకేషన్నా కష్టాల్లో ఉన్నానని అంటే చాలు... క్షణం ఆలోచించకుండా ఆపన్న హస్తం అందించే పెద్దమనసు యువనేత నారా లోకేష్ ను కోట్లాదిమంది ప్రజలకు ఆత్మబంధువుగా మార్చింది. అధికార పరిధిలో ఉన్నా, లేకపోయినా తమవంతు సాయం అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు రాష్ట్ర విద్య, ఐటిశాఖల మంత్రి నారా లోకేష్. ప్రజాదర్బార్ ద్వారా తమ వద్దకు వస్తున్న వారికి అవకాశమున్న మేర చేయూతనిస్తూ నేనున్నానని భరోసా ఇస్తున్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం చినకాకానికి చెందిన గండికోట కార్తీక ఉజ్బెకిస్థాన్ లోని తాష్కెంట్ మెడికల్ అకాడమీలో మెడిసిన్ జనరల్ ప్రాక్టీషనర్ (ఫిజిషియన్) 4వ సంవత్సరం చదువుతోంది. గత ప్రభుత్వం విధించిన అడ్డగోలు నిబంధనల కారణంగా కార్తీకకు విదేశీ విద్య ద్వారా ఎటువంటి సాయం అందలేదు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన తమబిడ్డ చదువుకు సాయం అందించాల్సిందిగా ఇటీవల కార్తీక తండ్రి శ్రీనివాసరావు ప్రజాదర్బార్లో వినతిపత్రం అందించారు. వెంటనే సంబంధిత విద్యార్థిని వివరాలు తెలుసుకోవాల్సిందిగా లోకేష్ వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు. ఈ ఏడాది ఆగస్టు 14వతేదీ కల్లా కార్తీక 4వసంవత్సరం ఫీజు చెల్లించి కళాశాలకు వెళ్లాల్సిఉంది. విదేశీ విద్య పథకానికి ఇంకా కొత్తగైడ్ లైన్స్ తయారు కాకపోవడంతో ప్రభుత్వం ద్వారా ఆ విద్యార్థినికి నేరుగా సాయం అందించే అవకాశం లేదు. దీంతో మంత్రి లోకేష్ స్పందిస్తూ కార్తీక ట్యూషన్ ఫీజుకు అవసరమైన రూ.1.43 లక్షలను సొంత నిధులనుంచి సమకూర్చాల్సిందిగా వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన చెక్కును మంత్రి లోకేష్ శుక్రవారం సాయంత్రం ఉండవల్లి నివాసంలో కార్తీకకు అందజేశారు. తొలుత ట్యూషన్ పీజు చెల్లించి కళాశాలకు వెళ్లాలని, విదేశీవిద్య పథకానికి నూతన గైడ్ లైన్స్ రూపొందించాక ప్రభుత్వం ద్వారా సాయం అందించే అంశాన్ని పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. దీంతో మెడిసిన్ విద్యార్థిని కార్తీక ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నిబంధనలు అంగీకరించకపోయినా మనసుంటే మార్గం లేకపోదని నిరూపించారు మంత్రి నారా లోకేష్.

# మద్యం కుంభకోణంలోని ప్రతి కోణాన్నీ బయటపెడతాం

**● అబ్కారీ శాఖలో జగన్ రెడ్డి అక్రమాల్నీ నిగ్గు తేలుస్తాం ● నిషేధం పేరుతో ఓట్లేయించుకుని పచ్చి మద్యంతో జేబులు నింపుకున్నారు ● జగన్ రెడ్డి నిర్ణయంతో తెలంగాణ మద్యం ఆదాయం పెరిగింది ● డిస్టిలరీలన్నీ గుప్పిట్లో పెట్టుకుని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారు ● నగదు లావాదేవీల ద్వారా వేల కోట్ల ప్రజా ధనం జగన్ ఖజానాకు చేరింది ●జగన్ రెడ్డి హయాంలో జరిగిన మద్యం అక్రమాలపై మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం**



**అమరావతి,జూలై 26 (వార్తాప్రభ) :** జగన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో జరిగిన రాష్ట్రంలోని మద్యం కుంభకోణంలోని ప్రతి కోణాన్నీ బయటపెడతామని గనులు, భూగర్భ & ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ గత ఐదేళ్ల పాలనలో మద్యం డిస్టిలరీల కేటాయింపు నుండి అమ్మకాల వరకు అనేక చోట్ల అక్రమాలు చోటు చేసుకున్నాయన్నారు. మద్యం అమ్మకాల్లో జరిగిన అక్రమాలపై ఇప్పటికే శ్వేత పత్రం ద్వారా బయటపెట్టామన్నారు. మద్యం ప్రియుల బలహీనతను ఆసరాగా చేసుకుని కల్తీ మద్యాన్ని వారి నెత్తిన రుద్దారన్నారు. అప్పట వరకు అందుబాటులో ఉన్న బ్రాండ్లను తొలగించి పిచ్చి బ్రాండ్లుతెచ్చారు. వాటిని తాగి వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. కిడ్నీ, లివర్ సమస్యలతో వేలాది మంది ఆస్పత్రుల్లో చేరారు.

**బీర్ అమ్మకాలు తగ్గించి గంజాయి అమ్మకాలు పెంచారు..** మరోవైపు బీర్ అమ్మకాలను సైతం దెబ్బతీశారన్నారు. యునైటెడ్ బేవరేజెస్, హరిక్లోస్ బేవరీస్, ఎస్ఆర్‌జే బేవరేజెస్ లాంటి సమస్థల్ని పూర్తిగా మూయించేశారు. బీర్ ధరల్ని పెంచి, అమ్మకాలను తగ్గించారు. అదే సమయంలో గంజాయిని రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చి యువత జీవితాలను ఛిద్రం చేశారు. ప్రతి కిల్లీ కొట్టులో కూడా గంజాయి సరఫరా చేసి యువత జీవితాలను నాశనం చేసి, వారి కుటుంబాలను రోడ్డున పడేసి, నేరాల పెరుగుదలకు కారణమయ్యారు.

**కల్తీ సారాతో ప్రజల ప్రాణాలు తీశారు..** గత ప్రభుత్వ హయాంలో ఉండే డిస్టిలరీలన్నింటినీ కబ్జా చేసి కల్తీ బ్రాండ్లు తీసుకొచ్చారు. వారు చెప్పిన బ్రాండ్లను త్రమే ప్రభుత్వ దుకాణాల్లో అమ్మేలా ఆదేశాలిచ్చారు. ప్రతిపక్ష నేతగా మద్యాన్ని పూర్తిగా నిషేధిస్తానని చెప్పిన జగన్ రెడ్డి.. అధికారంలోకి వచ్చాక తన జేబులు నింపుకోవడం కోసం దశల వారీ నిషేధం అంటూ తానే మద్యం అమ్మకాలు చేపట్టారు. రేట్లు పెంచితే మద్యం తాగడం తగ్గిస్తామని చెప్పి కొత్త డ్రామాకు తెరలేపారు.

# భారీ వర్షాలకు, వరదలకు దెబ్బతిన్న ప్రతి రైతును ఆదుకుంటాం

**● ఇళ్లు నీట మునిగిన ప్రతి కుటుంబానికి రూ.3 వేల తక్షణ సాయం ●1.06 లక్షల ఎకరాల్లో వరి పంట నీటి మునిగింది ● నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటాం ● శాసన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన**



**అమరావతి,జూలై 26 (వార్తాప్రభ) :** వరదలకు దెబ్బతిన్న ప్రతి రైతునూ తమ ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. శాసనసభలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, వరదలకు నష్టపోయిన ప్రజలను, రైతులను తమ ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని స్పష్టం చేశారు. వరదబాధిత ప్రాంతాలకు వెళ్లి అక్కడ బాధితులను పరామర్శించి, నష్టం అంచనాలను పరిశీలించాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, హెూం శాఖ మంత్రి వంగలపూడి అనితలను ఆదేశించారు. ఆయా జిల్లాల మంత్రులు కూడా తమ ప్రాంతాల్లో జరిగిన నష్టం వివరాలను సేకరించి అందజేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వర్షాలు, వరదలపై శాసన సభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ ఈ వరదల్లో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ, ఏలూరు జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా మెట్ట ప్రాంతమైనప్పటికీ అక్కడ కూడా వరదల వల్ల కొంత నష్టం ఏర్పడింది. ప్రాథమిక అంచనాల మేరకు ఈ వరదల్లో 4,317 ఎకరాల్లో ఆకుమడులు పూర్తిగా దెబ్బతిన్నాయి. 1.06 లక్షల ఎకరాల్లో వరినాట్లు వేశారు. అదంతా కూడా వరద నీటి ముంపునకు గురైంది. 3,160 ఎకరాల్లో మొక్కజొన్న, 960 ఎకరాల్లో పత్తి పంటలకు నష్టం వాటిల్లింది. ఈ నష్టం అంచనాలన్నీ కేవలం ప్రాథమిక అంచనాలే. క్షేత్రస్థాయికి వెళ్లినప్పుడు ఈ నష్టం ఇంకా పెరిగే సూచనలున్నాయి. తూర్పు గోదవారి జిల్లాలో 273 ఎకరాల్లో పంటలు ఇప్పుడు కూడా నీళ్లలోనే మునిగిపోయి ఉన్నాయి. ప్రకృతి విపత్తు వచ్చినప్పుడు ప్రజలను పూర్తిగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంటుంది. గతంలో హుదుద్, తిత్లీ తుపాన్లు వచ్చినప్పుడు కూడా ప్రజలకు సాయం చేశాం. ఇప్పుడు ఈ ఐదారు జిల్లాల్లో వచ్చిన విపత్తుల వల్ల నష్ట పోయిన వారందరికీ కూడా సాయం అందిస్తాం. వరద బాధితులందరికీ హామీ ఇస్తున్నా, ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటామని చెప్తున్నా. వరదల్లో ముంపుకు గురైన ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం, కేజీ పప్పు, లీటరు పామాయిల్, కేజీ బంగాళ దుంపలు , కేజీ ఉల్లిపాయలు ఇస్తున్నాం. అవి ఒకవైపు ఇస్తూనే, గతంలో ఎన్నడూ ఇవ్వని విధంగా ఎక్కడైతే ఇళ్లలోకి వరద నీరు పూర్తిగా వచ్చి చేరిందో, ఎవరైతే పునరావాస కేంద్రాల్లో ఉంటున్నారో వాళ్లందరికీ ఒక్కో కుటుంబానికి రూ.3వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తాం. నేనే స్వయంగా వెళ్లి వరద బాధితులను పరామర్శించాలని అనుకున్నా. కానీ నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొనడానికి ఢిల్లీకి వెళ్లాల్సి ఉండటంతో కుదరడం లేదు. బాధితులను పరామర్శించడానికి తక్షణం వరదబాధిత ప్రాంతాలకు వెళ్లాలని మంత్రులు అనిత, అచ్చెన్నాయిడలను ఆదేశిస్తున్నాఅని చంద్రబాబు అన్నారు. వారి వెంట ఆయా జిల్లా మంత్రులు కూడా పర్యటనల్లో పాల్గొనాలి. బాధితులను పరామర్శించాలి, అక్కడ జరిగిన నష్టం అంచనాలు మంత్రులకు అందజేయాలి. ఏఏ పంటలు ఎంతమేర నీట మునిగాయి, ఇన్‌పుట్ సబ్సిడీ ఎంత వరకు ఇవ్వొచ్చు, మళ్లీ రైతులు కోలుకోవాలంటే ఏం చేయాలి, ఏమివ్వాలనేది నాకు ఒకసారి వివరిస్తే ఆ ప్రకారం వాళ్లను ఆదుకునే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. ఇక్కడ వచ్చిన వరదలకంటే, ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల వల్ల ఎక్కువ నీళ్లు రావడంతో గోదావరి జిల్లాల్లో ఎక్కువ ప్రాంతం ముంపునకు గురైంది. బాధితులను ఆదుకునే విషయంలో ఇప్పుడుండే నిబంధనావళి కంటే కూడా ఎక్కువ సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నాం. ఇలాంటి సమయంలోనే ప్రభుత్వం సమర్థత ఏంటో, ప్రభుత్వం ఉదారత ఏంటనేది తెలుస్తుంది అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

# మహనీయుల జీవితాలే మనజాతి కి ఆదర్శం

**● మిజోరాం గవర్నర్ డా కంభంపాటి హరిబాబు**





**న్యూఢిల్లీ,జూలై 26 (వార్తాప్రభ) :** అరవిందఘోష్ వంటి మహనీయుల ఆదర్శాలను అనుసరించాలని తద్వారా మన భరత జాతి ని ఔన్నత్యశిఖరాలకు చేర్చాలని మిజోరాం గవర్నర్ కంభంపాటి హరిబాబు అన్నారు. ఢిల్లీలోని యన్ యమ్ డి సి కన్వెన్షన్ సెంటర్లో జరుగుతున్న అరవిందఘోష్ – హిందీ ఔర్ వికసిత భారత్ రెండు రోజుల సదస్సు ముగింపు సభలో గవర్నర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. హిందీ భాష వికాసానికి, భారతీయ సంస్కృతి ప్రచారానికి విశ్వ హిందీ పరిషత్ చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వ హిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ వందేమాతరం రచించిన బంకించంద్ చటర్జీని, జనగణమన రచించిన రవీంద్రనాథ్ ఠాకూర్ ను దేశవ్యాప్తంగా కీర్తిస్తారని, కానీ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్యను ఉత్తర భారతంలో పెద్దగా పట్టించు కోరని ఆవేదన వ్యక్తం చేసారు. చాలామందికి ఆయన పేరు కూడా తెలియదని, ఉత్తర భారతంలోని అన్ని రాష్ట్రాల పాఠ్యపుస్తకాలలో పింగళి వెంకయ్య జీవిత చరిత్రను చేర్చాలన్నారు. ఉత్తర భారతీయులు తామే అధికులమనే భావనను త్యజించాలని, అప్పుడే వికసిత భారత్ సంకల్పం నెరవేరుతుందని చెప్పారు. హర్యానా, ఛత్తీస్ ఘడ్, ఉత్తరాంచల్, జార?ండ్ రాష్ట్రాలకు చెందిన పార్లమెంటు సభ్యులు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ హరిబాబు 10 గ్రంథాలను ఆవిష్కరించారు. పలువురు హిందీ అధికారులను సత్కరించారు. హిందీ పరిషత్ ప్రధాన కార్యదర్శి డా విపిన్ కుమార్ తో పాటు, దేశవిదేశాల నుండి వచ్చిన 500 మంది ప్రతినిధులలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన 50 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

# కార్గిల్ వీరజవానుల వీర గాథలను రాబోయే తరాలకు చెప్పండి

**● రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**



**గుంటూరు,జూలై 26 (వార్తాప్రభ) :** కార్గిల్ వీర జవానుల వీర గాథలను రాభోయే తరాలకు చెప్పాలంటూ కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ విద్యార్థులకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపు నిచ్చారు. దేశ సరిహద్దులలో పహారా కాస్తున్న వీర జవానుల త్యాగాలు మరువలేనివి అని ఆయన అన్నారు. శుక్రవారం స్థానిక కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో బిజెపి యువ మోర్చా అద్వర్యంలో, ఎన్ సిసి 22 ఆంధ్రా బెటాలియన్, 10 ఆంధ్రా బెటాలయిన్ ల సహకారంతో ఏర్పాటు చేసిన కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన ఆయన విద్యార్దుల నుద్దేశించి ప్రసంగించారు. ఎన్డీఏ ప్రభుత్వం అద్వర్యంలో భారత్ కు సైనిక, ఆయుధ బలం పెరిందన్నారు. దేశ ప్రధాని మోది ప్రపంచదేశాల శాంతి కోసం కృషిచేయడం దేశ ప్రజలందరూ గర్వపడాల్సిన విషయమన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేసి వేర్పాటు వాదుల నోరు మూయించిన మోది సర్జికల్ స్ట్రైక్ వంటి సాహసోపేతమైన చర్యలతో దేశ ప్రజల మన్ననలు పొందారని అన్నారు. నూతన విద్యా విధానంతో మోదీ బావి భారత పౌరులకు నూతన ఆవిష్కరణల పట్ల అవగాహన కల్పించారని అన్నారు. అగ్ని వీర్ వంటి పథకాల ద్వారా యువత సైన్యంలో సులువుగా చేరే అవకాశాన్ని మోదీ కల్పించారని అన్నారు. 1999 నాటి యుద్ధ వాతావరణానికి పాకిస్తాన్ కారణమైతే దానిని తిప్పికొట్టడంలో భారత వీర జవానులు ధైర్య సాహసాల ముందు పాక్ దుచ్ఛర్యలు ఎంతమాత్రం నిలవలేదని తెలియజేశారు. సుమారు సముద్ర మట్టానికి 17 వేల అడుగుల ఎత్తులో మంచు పర్వతాల నడుమ మైనస్ 40 డిగ్రీల వాతావరణంలో సైతం దేశ సరిహద్దును ఆక్రమించుకున్న పాకిస్తాన్ కు భారత సైనికులు తగిన గుణపాఠం నేర్పి ఐదువేల మంది వీర జవానులు నేలకొరిగారని గుర్తు చేశారు. రాబోయే తరాలకు కార్గిల్ వీర జవానుల చరిత్రను చెప్పాల్సిన భాద్యత నేటి విద్యార్దులపైన ఉందని అన్నారు. కెఎల్ యు రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన ఆయా పథకాలను విద్యార్థులు సైతం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్గిల్ లో వీర మరణం పొందిన వీర జవానులకు ఘనంగా నివాళులర్పించారు. మోదీ నాయకత్వంలో సైన్యానికి అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఆయుధాలు అందుబాటులో ఉండడం దేశానికే గర్వకారణమన్నారు. విద్యార్థి దశ నుండే ప్రతీ ఒక్కరూ దేశ రక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. సైనికుల త్యాగాలు ఎప్పటికీ మరువకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో కెఎల్ వర్సిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్రో విసిలు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విధ్యార్థి సంక్షేమ విభాగ డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, ఫ్యాకల్టీ డీన్ డాక్టర్ వేమూరి శ్రీకాంత్, ఎన్ సిసి ఆఫీసర్లు లెఫ్టినెంట్ వి.మౌనిక, లెఫ్టినెంట్ పావని, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు రోహన్ సైదులు, రాష్ట్ర యువ మోర్చ అధ్యక్షులు మిట్టా వంశీ, గుంటూరు జిల్లా ఇంచార్జి రామకృష్ణా రెడ్డి, ప్రొఫెసర్ సుభాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వార్తాప్రభ - పంచాంగం

**27-7-2024 శనివారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు,
జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : సప్తమి రా.9.20 వరకు
నక్షత్రం : రేవతి ప.1.00 వరకు
వర్జ్యం : లేదు
దుర్ముహూర్తం : ఉ. 5.43 నుండి 7.26 వరకు
రాహుకాలం : ప. 8.56 - 10.33 వరకు
మంచి సమయం : ప.9.45 నుండి 10.40 వరకు
సూర్యోదయం : 5.43కి
సూర్యాస్తమయం : 6.36కి




వార్తాప్రభ
తెలుగు దినపత్రిక
రోజుకు రూ.300/- మాత్రమే
మినిమం 1X6 నెలకు : రూ.1999/-
జూలై 1 నుంచి శుభారంభం
క్లాసిఫైడ్స్
మరిన్ని వివరాలకు :
9347993188, 9666568661
● అమ్మకం
● అద్దెకు
● కంప్యూటర్
● ఫర్నీచర్స్
● స్థలం
● ఆటోమొబైల్స్
● కావలెను
● సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కుటుంబసభ్యుల ఆరోగ్యం గురించి కొంత ఆందోళన చెందుతారు. ఈ కారణంగా మీ ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. మీపై కొంత ఒత్తిడి కూడా ఉంటుంది. ఈరోజు మీరు మతపరమైన, సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా రంగాల్లో ప్రతికూలంగా ఉంటుంది. అది మీకు బాధ కలిగించొచ్చు. విద్యార్థులు ఉన్నత విద్యలో కొన్ని ఆటంకాలు ఎదుర్కొంటారు. మీరు కుటుంబంలో రోజువారీ ఖర్చుల కోసం కొంత డబ్బు ఖర్చు చేయొచ్చు.

**మిధున రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారు ఈరోజు ఏదైనా కొత్త పనిలో పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తుంటే, ఈ సమయం అనుకూలంగా ఉంటుంది. ఈరోజు కుటుంబసభ్యుల మధ్య ఏదో ఒక విషయంలో విభేదాలు తలెత్తొచ్చు.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా రంగాల్లో పురోగతి సాధిస్తారు. పెండింగులో ఉన్న పనులను పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తారు. సోమరితనాన్ని విడిచిపెట్టేందుకు ప్రయత్నించాలి. విదేశాలకు సంబంధించిన వ్యాపారాలు చేసే వ్యక్తులు ఈరోజు వారి పనిలో విజయం సాధించే అవకాశం ఉంది.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు సర్వార్ధ సిద్ధి యోగం ప్రభావంతో అద్భుతమైన ప్రయోజనాలు కలగనున్నాయి. ఈరోజు కొత్త పనని ప్రారంభించేందుకు సమయం అనుకూలంగా ఉంటుంది. మీ శత్రువులపై మంచి విజయం సాధిస్తారు.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఖర్చుల విషయంలో జాగ్రత్తగా ఉం డాలి. మీ ఆర్థిక పరిస్థితి ప్రతికూలంగా ఉంటుంది. మీ స్నేహితులకు సహాయం చేసే అవకా శాన్ని పొందుతారు. ఈరోజు మీరు కార్యాలయంలో మీ ప్రసంగాన్ని నియంత్రించాల్సి ఉంటుంది.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు సుకర్మ యోగం ప్రభావంతో శుభ ఫలితాలను పొందుతారు. ఈరోజు మీ ఆరోగ్యం మునుపటి కంటే మెరుగ్గా ఉంటుంది. మీ జీవితంలో గొప్ప విజయాలను సాధిస్తారు. లక్ష్మీదేవి ఆశీస్సులతో వ్యాపారంలో రాణిస్తారు.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. మీ ఆహారపు అలవాట్లను నియంత్రించాలి. లేకుంటే మీరు కడుపు సంబంధిత వ్యాధులతో బాధపడే అవకాశం ఉంది. వ్యాపారానికి సంబంధించిన కొన్ని ప్రణాళికలు రూపొందిస్తారు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా రంగాల్లో పురోగతి సాధిస్తారు. ఉద్యోగులకు ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. సమాజంలో మీకు గౌరవం పెరుగుతుంది. మీ ప్రేమ జీవితంలో కొత్త శక్తి పుంజుకుంటుంది. మీ వైవాహిక జీవితంలో బంధం బలపడుతుంది.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు రవి యోగం వల్ల శుభప్రదమైన ఫలితాలను పొందుతారు. మీ జీవితంలో ఏదైనా సమస్య ఉంటే, దాన్ని మీరు వదిలించుకోవచ్చు. ఈరోజు మీరు కొన్ని శుభవార్తలను వింటారు. వ్యాపారులు తమ వ్యాపారాన్ని విస్తరించుకునేందుకు ప్లాన్ చేస్తారు.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు భవిష్యత్తు గురించి కొత్త ప్రణాళికలు చేస్తారు. ఈరోజు ఏదైనా పని చేయబోతున్నట్లయితే, మీ తల్లిదండ్రుల ఆశీర్వాదంతో అందులో విజయం సాధిస్తారు. మీ మంచి పనులు మీ కుటుంబానికి కీర్తిని తెస్తాయి.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు పిల్లలు, జీవిత భాగస్వామి పట్ల ప్రేమ భావన పెరుగుతుంది. ఉద్యోగులకు ఈరోజు పదోన్నతి లభించే అవకాశం ఉంది. ఈరోజు కార్యాలయంలో కొందరు వ్యక్తుల కారణంగా ఆకస్మిక ఆందోళన ఉండవచ్చు.


పోతిన కుమార్
సెల్ : 6300148993
9014094388
విజయ మిల్క్ పార్లర్
కుమార్ మిల్క్
విన్నకోటవారి చౌక్, విజయవాడ-1
మా వద్ద విజయవారి పాలు, పాల పదార్ధములు ఆర్డరుపై సప్లయి చేయబడును.
డోర్ డెలివరీ సౌకర్యము కూడా కలదు





Satish : 8019483304 - Ranga : 9247284050
దివ్యసాయి ఎలక్ట్రికల్స్
DIVYASAI ELECTRICALS
WHOLESALE & RETAIL ELECTRICAL GOODS
Opp. Steel Palce, Samarangam Chowk, Main Road, Vijayawada - 520 001
VIHAN GM legrand FINECAB


## శ్రమకు గుర్తింపుగా సముచిత స్థానం

● సీఎం చంద్రబాబును కలిసిన దాసు



**కాకినాడ,జూలై 26 (వార్తాప్రభ) :** నీవు పార్టీ కోసం పనిచేసిన విషయాన్ని, శ్రమను గుర్తించానని సంబంధించిన వివరాలన్నీ తెలుసుకున్నానని త్వరలోనే సముచిత స్థానం కల్పించి తగిన గౌరవం కల్పిస్తానని రాష్ట్ర కాపు సద్భావన సంఘం అధ్యక్షుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసుతో చంద్రబాబు చెప్పారు. శుక్రవారం ఏసుదాసు అమరావతి సచివాలయంలో సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దాసు చంద్రబాబుతో మాట్లాడుతూ తాను ఎన్నికలలో టీడీపీ, జనసేన బీజేపీ పార్టీల కూటమికి చెందిన అభ్యర్థుల గెలుపు కోసం 47 అసెంబ్లీ, 18 పార్లమెంట్ నియోజకవర్గంలలో తగు రీతిలో ప్రచారం చేసి గెలుపునకు ఎంతో సహకరించాలని కోరుతూ ప్రచారం చేశానన్నారు. అలాగే తాను పార్టీ నాయకుడిగా కూటమిని గెలిపించాలని అలాగే కాపు సామాజిక వర్గానికి చెందిన వాడిగా తమ సామాజిక వర్గాల అందర్నీ అవినీతి వైకాపాకు ఓటు వేయవద్దంటూ ప్రచారం చేశానన్నారు. ఆ ఓట్లన్నీ కూటమికి వేసేలా ఎనలేని పాత్రను పోషించానన్నారు. అందులో కేవలం ఒక అసెంబ్లీ, ఒక పార్లమెంట్ మాత్రమే కొద్ది ఓట్ల తేడాతో విజయ అవకాశాలు కోల్పోయిందని సీఎం చంద్రబాబుతో దాసు చెప్పారు. ఈ సందర్భంగా దాసు ఆ నియోజకవర్గాల్లో తాను చేసిన కార్యక్రమాలకు , ప్రచారాలకు సంబంధించి వీడియోలను, పేపర్ క్లిప్పింగ్లను చంద్రబాబుకు ఒక పుస్తక రూపంలో అందించారు. చిన్న వయసులోనే కాకినాడ రూరల్ మండలానికి ఎంపీపీగా బాధ్యతలు నిర్వహించి ఎన్నో ప్రభుత్వ భవనాల నిర్మింపజేసి అభివృద్ధిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సందర్భాన్ని దాసుతో చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా దాసుతో చంద్రబాబు మాట్లాడుతూ పార్టీ కోసం నీవు కష్టపడిన విషయాన్ని తమ పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకున్నానని సముచిత స్థానం కల్పించి తగిన గుర్తింపునిస్తానని దాసుతో చంద్రబాబు చెప్పారు. తమ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు తనకు సముచిత స్థానం కల్పిస్తానని ఇచ్చిన హామీ పట్ల ఏసుదాసు ఆనందం వ్యక్తం చేశారు.

## అంగన్ వాడీల్లో ఆకస్మిక తనిఖీ

● పిల్లలతో కలిసి భోజనం చేసిన కలెక్టర్



**పెడన,జూలై 26 (వార్తాప్రభ) :** గూడూరు మండలంలో పటాన్ పేట జమ్మిరామరాజు పాలెం గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలను శుక్రవారం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పటాన్ పేట, రామరాజుపాలెం అంగన్వాడి కేంద్రాలు సందర్శించిన కలెక్టర్ చిన్నారుల హాజరు పట్టి పరిశీలించారు, పిల్లల బరువు, ఎత్తు నమోదు రిజిస్టర్ పరిశీలించి ఒకరిద్దరీ చిన్నారుల బరువు స్వయంగా పరిశీలించారు. ఈరోజు మెనూలో చిన్నారులకు అన్నం, ఉడికించిన గుడ్డు, ఆకుకూర పప్పు అందించారు. పాలు, గుడ్లు వంటి ఆహార పదార్థాల స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేశారు. పిల్లలలో శారీరిక ఎదుగుదలకు పిల్లల బరువు ఎత్తు వ్యాక్సినేషన్ నమోదు రిజిస్టర్లు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పిల్లలలో ఎదుగుదల గ్రోత్ రిజిస్టర్లో ప్రతినెల 5వ తేదీ లోగా నమోదు చేయాలన్నారు.

**అంగన్ వాడీ కేంద్రాల్లో తనిఖీ..** పటాన్ పేట, రామరాజుపాలెం అంగన్వాడి కేంద్రాల పరిధిలో గర్భిణీలు, బాలింతల ఇళ్లను కలెక్టర్ సందర్శించారు. పాలు, గుడ్లు, ఖర్జూర, నూనె, బియ్యం, పప్పు సక్రమంగా ఇస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. రామరాజుపాలెం కేంద్రంలో గర్భిణీలు, బాలింతల రిజిస్టర్ లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో రిజిస్టర్లు సరిగా నిర్వహించాలని ఆదేశించారు. గర్భిణీలకు హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్నప్పుడు ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్ సంయుక్తంగా గర్భిణీ ఇంటికి వెళ్లి ఐరన్ మాత్రలు అందించాలని, ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం తీసుకునేలా చూడాలని, ఆహార నియమాలు సూచనలు చేసి హిమోగ్లోబిన్ శాతం పెరిగేలా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు.పిల్లలతో కలిసి భోజనం అనంతరం జమ్మిరామరాజుపాలెం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం రుచి చూశారు. ఈరోజు మెనూలో అన్నం, గోంగూర- పప్పు, చిక్కి, ఉడికించిన గుడ్డు విద్యార్థులకు అందించారు. రెండవ తరగతి విద్యార్థి అభయ్ తేజతో చిన్న చిన్న కూడికలు ఇచ్చి చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్. సువర్ణ, సీడీపీఓ గ్లోరీ, సూపర్ వైజర్లు ఉషశ్రీ, రేవతి, ఉప విద్యాశాఖ అధికారి శేఖర్ సింగ్, మార్క్ ఫెడ్ డీఎం మురళీ కిషోర్, తాసీల్దారు శాంతి మధ్యాహ్న భోజన పథకం ఏడి మనోహర్ నాయక్ పాల్గొన్నారు.

## ముంజులూరులో క్షీర బంధు చెక్కు అందచేత



**పెడన,జూలై 26 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం పరిధిలోని పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం ముంజులూరు గ్రామములో పాలసంఘం నందు పాలు పోయుచున్న పిప్పళ్ళ వెంకటేశ్వరావు ఇటీవల కాలంలో మరణించినారు. ఈ నేపథ్యంలో కృష్ణా మిల్క్ యూనియన్ ప్రవేశపెట్టిన క్షీరభందు పథకం క్రింద రూ.50 వేలు మంజూరయ్యాయి. ఈ మొత్తానికి సంబంధించిన చెక్కు ను జిల్లా పాలక వర్గ సభ్యులు పెడన జడ్పీటీసీ అర్జా వెంకట నగేష్ గుర్తు మీ కుటుంబానికి శుక్రవారం నాడు అందజేసినారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు పాల శీతల కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ బంటుమిల్లి మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కూనపరెడ్డి వీరబాబు సంఘ అధ్యక్షులు కూనపరెడ్డి శ్రీనివాసరావు సూపర్ వైజర్ పెయ్యేటి బసవ రాజ కుమార్ వేతన కార్యదర్శి నాగార్జున పాలక వర్గ సభ్యులు మరియు పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ 47వ జిల్లా ప్లీనరీ జయప్రదం చేయండి

● కరపత్రాలను విడుదల చేసిన ఎస్. ఎఫ్ . ఐ.నాయకులు



**ఎమ్మిగనూరు.,జూలై 26 (వార్తాప్రభ) :** విద్యారంగంలోని సమస్యల పరిష్కారానికై ఆగస్టు 12,13వ తేదీలలో ఎమ్మిగనూరులో పట్టణంలో జరిగే ఎస్ఎఫ్ఐ 47వ జిల్లా ప్లీనరీ జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయకర్యదర్శి విజయ్ శుక్రవారం పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో కలసి కరపత్రాలను విడుదల చేశారు. గత ప్రభుత్వం ప్రభుత్వ విద్యవ్యవస్థను పూర్తిగా నాశనం చేసిందని ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు ప్రోత్సహించి పేద బడుగు బలహీన వర్గాలకు విద్యను దూరం చేసిందన్నారు. దోపిడీ కు వ్యతిరేకంగా విద్యార్థుల శ్రేయస్సు కోసం నిరంతరం విద్యార్థుల సమస్యల కోసం కృషి చేస్తూనే ఉంటుంది. ఈ ప్లీనరీ కి జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు తరలివచ్చి ప్లీనరీని జయప్రదం చేయాలని విద్యార్థుల సత్తాను ప్రభుత్వానికి తెలియజేసేటట్లు ఉద్యమించాలని కోరడం జరిగింది..అలాగే ఎన్ టి ఏ ను రద్దు చేసే వరకు ఉద్యమిస్తామని తెలియజేశారు.. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో కాలేజీల్లో ఇష్టానుసారంగా దోపిడీలకు వ్యతరేకంగా ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తూనే ఉంటుంది అని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో అగ్గిరాముడు, ప్రమోద్, మోహన్, ఆనంద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో ను సన్మానించిన ఆఫీస్ సిబ్బంది వీఆర్వోలు



**గిద్దలూరు,జూలై 26 (వార్తాప్రభ) :** జనరల్ ఎలక్షన్స్ - 2024 నిమిత్తం గుంటూరు జిల్లా నుండి బదిలీపై ప్రకాశం జిల్లా, గిద్దలూరు మండలానికి వచ్చి ఎలక్షన్స్ ఏటువంటి అవాంతరాలు జరగకుండా సజావుగా జరిపించి మళ్ళీ సొంత జిల్లాకి బదిలీపై వెళ్తున్న తహసిల్దార్ జి. సిద్ధార్థ ను ఘనంగా ఆఫీస్ సిబ్బంది అందరూ పాల్గొని సన్మానించారు.సన్మాన కార్యక్రమానికి ఇన్చార్జి తహసీల్దార్ షేక్ ముస్తాక్, డిప్యూటీ తహశీల్దార్ ఏ . డబ్ల్యూ.వి.వి.సుబ్బారావు, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ జె. వెంకటయ్య, ఎలక్షన్ సీనియర్ సహాయకులు జి. భాస్కర్, మరియు వి.ఆర్. ఓ .సంఘ జిల్లా అధ్యక్షులు వై. పి. రంగయ్య మరియు తదితరులు పాల్గొని సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు - పిన్నెంటి రత్తయ్య



**కృత్తివెన్ను,జూలై 26 (వార్తాప్రభ) :** మండల ప్రజలందరికీ స్వచ్ఛమైన మంచి నీటిని అందించే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య అన్నారు. శుక్రవారం ఎండపల్లి నీలిపూడి లక్ష్మీపురం గ్రామాల తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులతో కలిసి సీతనపల్లి వద్ద ఉన్న మెగా రక్షిత మంచినీటి పథకం ఓవర్ హెడ్ ట్యాంక్ ను పరిశీలించారు.ఫిల్టర్ బెడ్లు మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఆర్డబ్ల్యు ఏఈ నాగేశ్వరావు తో స్వయంగా మాట్లాడి పనుల నాణ్యత విషయంలో రాజీ పడవద్దు అని, పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. చంద్రబాబు ముందు చూపుతో పట్టిసీమ ప్రాజెక్టు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుత పరిస్థితుల్లో త్రాగునీటికి సాగునీటికి పట్టిసీమ ప్రాజెక్టు మీద ఆధారపడాల్సి వస్తుందని తెలిపారు. కూటమి శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో త్రాగునీటికి ఇబ్బందులు ఉండవని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో వున్న "నాడు - నేడు" భవన నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలి - ఎస్.ఎఫ్. ఐ.



**నందవరం,జూలై 26 (వార్తాప్రభ) :** నందవరం మండలంలోని మండల తహశిల్దార్ కార్యాలయంలో తహశిల్దార్ ఓబులేష్ కు ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని నాడు-నేడు ఫేస్ -1ఫేస్ -2 పనులు ప్రారంభించింది అందులో భాగంగానే నందవరం మండల వ్యాప్తంగా ఫేస్ -1లో మౌలిక వసతులకు సంబంధించి నందవరం మండలలో 19 పాఠశాలలు సెలెక్ట్ అయితే అందులో ఏ పాఠశాలలో త్రాగునీరు సంబంధిన ఆర్వో ప్లాంట్ పనిచేయటం లేదన్నారు. అలాగే ఫేస్ -2 వచ్చేసరికి అంగన్వాడీలతో కలుపుకొని 40 పాఠశాలలో నందవరం సెలెక్ట్ అయితే అందులో మౌలిక వసతులు, మరమ్మత్తులు, భావన నిర్మాణాలు ప్రారంభించి ఎన్నికల కోడ్ రావటంతో పనులు మధ్యలోనే ఆగిపోయాయన్నారు. ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నాడు - నేడు పనులపై దృష్టి పెట్టకపోవటంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయన్నారు. ఒకవైపు అదనపు గదులకు సంబంచిన భావన పూర్తికాక మరోవైపు పాఠశాలలో విద్యార్థులకు సరిపడ గదులు లేకపోవటంతో చేసేది ఏమీలేక విద్యార్థులు అరకొరగా నిర్మించిన భావనలలోనే చదువుకోవాల్సి వస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని తోరగా భావనల నిర్మాణాలు పూర్తీచేయాని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నితీష్,రత్నం,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత వీరజవాన్ల త్యాగం మరువలేనిది - డా.బి.ఇ.వి.ఎల్. నాయుడు



**కాకినాడ,జూలై 26 (వార్తాప్రభ) :** భరతమాత తలపై మెరిసే మంచు కిరీటమైన కాశ్మీర్ కోసం కయ్యానికి కాలుదువ్విన పాకిస్తాన్ ను ఓడించి భరతమాత సిగలో గులాబిలై వికసించిన అమర వీర జవాన్లకు నివాళులు అర్పించే కార్గిల్ విజయ్ దివస్ ను కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ, పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా. బి.ఇ.వి.ఎల్. నాయుడు తెలియజేశారు. భరతమాత చిత్రపటానికి పూలమాలలు అర్పించి డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఆపరేషన్ విజయ్ విజయానికి 25 వసంతాలు అని, 1999వ సంవత్సరంలో కాశ్మీర్లోని సియాచిన్ ప్రాంతాన్ని ఆక్రమించడానికి పాకిస్థాన్ ప్రయత్నించగా ఆ ప్రయత్నాన్ని తిప్పికొట్టి భారత్ తమ భూభాగాన్ని చేజిక్కించుకుంది. ఆపరేషన్ విజయ్ గా పిలువబడి 60 రోజులపాటు జరిగిన ఈ యుద్ధంలో ఎంతో మంది వీరజవాన్లను కోల్పోయి ఇదేరోజున విజయం సాధించామని తెలిపారు. భారత వీర జవాన్ల త్యాగం మరువలేనిదని, మీత్యాగం వృధాకాదని అన్నారు. విద్యార్థులు జైజవాన్ జైకిసాన్ అని నినాధాలు చేశారు. అనంతరం దేశభక్తి గేయాల పోటీలో విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి.సత్యనారాయణ, క్యాంపస్ ఇంచార్జి మూర్తి ,ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారులు టి. తేజేశ్వరరావు, గౌరీ ప్రియ తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో హిస్టరీ పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం




**తిరువూరు,జూలై 26 (వార్తాప్రభ) :** తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న ఎంఏ హిస్టరీ గెస్ట్ లెక్చరర్ పోస్టును భర్తీ చేయడానికి ప్రభుత్వం అనుమతించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం స-శీలరావు పేర్కొన్నారు.ఎం ఏ హిస్టరీలో 55% మార్కులతో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు ఈ పోస్టుకు అర్హులని ఆయన తెలిపారు ఎమ్మే హిస్టరీ తో పాటు నెట్/ ఏపీ సెట్ ఉత్తీర్ణత సాధించిన వారికి ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలిపారు. ఆసక్తి అర్హత ఉన్న అభ్యర్థులు ఆగస్టు ఒకటో తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తులు కళాశాలలో అందే విధంగా పంపాలని సూచించారు. అర్హులైన అభ్యర్థులకు ఆగస్టు మూడవ తేదీన ఉదయం 10 గంటలకు కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## సాయిబాబా విగ్రహానికి వెండి హారం బహుకరణ..

● వెండి హారం బహుకరించిన లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ అధినేత పూతబోయిన అయ్యప్ప స్వామి ఫ్యామిలీ



**కోడూరు,జూలై 26 (వార్తాప్రభ) :** కోడూరులోని సాయిబాబా ఆలయం లో ఉన్న బాబా విగ్రహానికి కోడూరు మండ లానికి చెందిన సామాజికవేత్త లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ అధినేత పూతబోయిన అయ్యప్ప స్వామి తన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం వెండి హారాన్ని బహుకరి ంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వహకులు అయ్యప్ప స్వామి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సానారుద్రవరంలో వ్యక్తి ఆత్మహత్య



**పెడన,జూలై 26 (వార్తాప్రభ) :** కలిదిండి మండలం సానా రుద్రవరం గ్రామంలో ఒక వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామానికి చెందిన విన్నకోట రామకృష్ణ వేప చెట్టుకు ఉరివేసుకొని చనిపోయాడు. ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు పోలీసులు విచారిస్తున్నారు . కొందరి వేధింపులు వల్లే తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని భార్య ఆరోపిస్తుంది. ఆ కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లోని ట్రైబల్ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత**



**కుత్బుల్లాపూర్ జూలై 26 (వార్తాప్రభ)** :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికలప్రచారంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలోని భాగంగా చేవెళ్ల వేదికగా జరిగిన బహిరంగ సభలో ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లోని ట్రైబల్ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలనే విషయాన్ని మేడ్చల్ అర్బన్ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడు శ్రీ కట్ట కుమార్ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు సుధాకర్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వంశీ, వెంకటేష్ నాయక్, మాలోత్ వెంకటేష్ నాయక్, వసంత్ కుమార్, మండల అధ్యక్షులు గోపి నాయక్, రాజు నాయక్, మండల ప్రధాన కార్యదర్శి చెందర్ నాయక్, రాము నాయక్, హరిచేంద్ర నాయక్, మహిళా నాయకురాలు సునీత నాయక్, స్వప్న నాయక్ తధితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమావారి జన్మదిన, శాఖంబరి అలంకరణ కార్యక్రమం



**జగద్గిరిగుట్ట జూలై 26 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదిన, శాఖంబరి అలంకరణ కార్యక్రమం సందర్బంగా దేవస్థాన కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శుక్రవారం బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మహేందర్,కైలాసం గుప్త,రేగూరి ప్రవీణ్ గుప్త,ఉప్పల రమేష్ గుప్త,నేతి శంకర్ గుప్త,లక్ష్మణ్ రావు గుప్త,సురేష్ గుప్త, వీరేందర్ గుప్త,స్వామి గుప్త, సత్యనారాయణ గుప్త,నరసయ్య గుప్త,కృష్ణ మూర్తి గుప్త,నర్సింహా గుప్త,ఉపేందర్ గుప్త,నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, సాయిలు, నాగదీప్ గౌడ్, మహేష్, శ్రవణ్, శివ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## నాభిశిల (బొడ్రాయి) పునః ప్రతిష్ఠాపనలో పాల్గొన్న కార్పొరేటర్ కొలుకుల జగన్



**జగద్గిరిగుట్ట జూలై 26 (వార్తాప్రభ)** : జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మైసమ్మ నగర్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బొడ్రాయి పునః ప్రతిష్ఠ చివరి రోజు కార్యక్రమానికి శుక్రవారం సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డిలతో కలిసి కొలుకుల జగన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కార్పొరేటర్ ను సన్మానించారు. అనంతరం జగన్ మాట్లాడుతూ... బొడ్రాయి కార్యక్రమాన్ని నిర్వహించిన మైసమ్మ నగర్ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లి ఆంజనేయులు, రవీందర్ రెడ్డి. బ్రహ్మానందం చారి. కురుమారెడ్డి. హనుమాన్ చారి. మనోహర్ చారి. మహేందర్. ముఖేష్. సత్య రెడ్డి. సంతోష్. గణేష్. నాని. సంతోష్ కుమార్. సంపత్ రెడ్డి.పాపిరెడ్డి. అప్పిరెడ్డి. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పేదలకు గొప్పవరం ముఖ్యమంత్రి సహానిధి

- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బట్టునాయక్



**దంతాలపల్లి జులై26, (వార్తా ప్రభ)**మండలం లో సి యం రిలీఫ్ ఫండ్ చెక్కులను డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్ రామచంద్రు నాయక్ ఆదేశానుసారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ను పలుగ్రామల ప్రజలకు పంపిణీ చేసిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బట్టునాయక్ ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు జబ్బున పడితే ఆర్థికంగా ప్రజలను ఆదుకోవడానికి సి యం సహాయనిది నుండి ప్రజలకు ఆర్థిక సహాయం అందించండం గొప్పవరం అని అన్నారు,వేములపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు గుండగాని సైదులు, అనిల్,విజయేందర్,తూర్పు తండా గ్రామ పార్టీ అధ్యక్షులు మోహన్,పె ద్దముప్పారం గ్రామ పార్టీ అధ్యక్షులు కె అంజయ్య, బిచ్య, పార్థ తదితరులు పాల్గొన్నరు.

## పిల్లల భవిష్యత్తు ఆర్థిక ప్రణాళికలపై హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ అవగాహన ప్రచార కార్యక్రమం



**విజయవాడ, జూలై 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: పిల్లల భవిష్యత్తు అవసరాల దృష్ట్యా, ఆర్థికంగా బలోపేతమయ్యేందుకు అవసరమయ్యే ప్రణాళికలు తల్లిదండ్రులకు వివరించేందుకు ప్రముఖ జీవిత బీమా సంస్థల్లో ఒకటైన హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ అవగాహన ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. తన తాజా ప్రచార కార్యక్రమంతో, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ తన బ్రాండ్ ఉనికిని విస్తరించడానికి దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళ నాడు, తెలంగాణలకు మరింత ప్రగాఢంగా చేరుకోవడానికి ప్రయత్నిస్తోందని హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ స్ట్రాటజీ గ్రూప్ హెడ్ విశాల్ సుబర్వాల్ తెలిపారు. ద్వితీయ, తృతీయ శ్రేణి మార్కెట్‌లలో వృద్ధిని కొనసాగిస్తూ, బలమైన పంపిణీ, కొత్త శాఖలతో ప్రాంతాలకు లోతుగా విస్తరిస్తున్నామన్నారు. మా లక్ష్యం అనుకూలమైన ప్రాంతీయ కమ్యూనికేషన్ ద్వా రా ప్రేక్షకులతో లోతైన సంబంధాలను ఏర్పరచుకోవడానికి, ఈ ప్రచారం దక్షిణాది మార్కెట్‌లపై దృష్టి సారించ డం మా మొదటి అడుగు అని, ఈ చిత్రంతో, తమ పిల్లల భవిష్యత్తుకు తోడ్పాటు అందించేలా వారిని ఆర్థికంగా స న్నద్ధం చేయడాన్ని మేం లక్ష్యంగా పెట్టుకున్నాం" అని అన్నారు. "ఈ సందర్భంగా లియో బర్నెట్ సౌత్ ఏషియా చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ విక్రమ్ పాండే ప్రచార కార్యక్రమం వెల్లడించారు.

## మొండి చేయి ఇచ్చిన కాంగ్రెస్ బడ్జెట్!!

- స్కూటీల బడ్జెట్ శూన్యం... పెన్షన్ పెంపు ప్రస్తావనే లేదు
- కందుల సంధ్యారాణి, రామగుండం బిజెపి నేత



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 26 (వార్తాప్రభ ప్రతినిధి)**నమ్మి ఓటేసి గెలిపించిన తెలంగాణ ప్రజలకు మొండి చేయి ఇచ్చినది 2024 25 కాంగ్రెస్ బడ్జెట్ అని తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి. విద్యార్థినులకు స్కూటీల బడ్జెట్ శూన్యం... పెన్షన్ పెంపు ప్రస్తావనే లేదు అని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు సంధ్యారాణి. రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి మూల స్తంభంలా నిలిచిన జెన్కో సంస్థకి 10 కోట్లు కేటాయిస్తే మరో 5 నుంచి 10 సంవత్సరముల వరకు ఉత్పత్తి సాగించవచ్చు అని నిపుణులు చెబుతున్నా ప్రభుత్వం ఎందుకు సాహసించడం లేదని.... 10 కోట్లు కూడా కరువయ్యాయా అని ప్రశ్నించారు. రామగుండం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు ప్రస్తావనే లేదని అన్నారు.

## మైనారిటీల అభయహస్తం కాంగ్రెస్ పార్టీ!!

- ముస్లింల అభివృద్ధికి మూడు వేల కోట్లు కేటాయించడం హర్షణీయం
- ఎండి ఆసిఫ్ పాషా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు



**పెద్దపల్లి/ ఎన్టిపిసి : జూలై 26 (వార్తాప్రభ ప్రతినిధి)** మైనారిటీల అభయహస్తం కాంగ్రెస్ పార్టీ అని సంతోషం వ్యక్తం చేశారు ఎన్టిపిసి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి ఆసిఫ్ పాషా. ఈ మేరకు శుక్రవారం గోదావరిఖని ప్రధాన సెంటర్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 2024 25 బడ్జెట్లో మైనారిటీలకు 3003 కోట్ల రూపాయలను కేటాయించడాన్ని హర్షిస్తూ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా కాంగ్రెస్ లీడర్ ఆసిఫ్ పాషా మాట్లాడుతూ.... ముస్లింల అభివృద్ధికి, సంక్షేమానికి మూడు వేల కోట్లు కేటాయించడం హర్షనీయం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడానికి తోడ్పాటును అందించే విధంగా బడ్జెట్ కేచాయించడం అభినందనీయమని ప్రశంసించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పలువురు మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం విస్తరణ పనులకు ఎమ్మెల్యే లక్ష విరాళం



**శేరిలింగంపల్లి,జూలై 26 (వార్తాప్రభ)**:భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎం.ఐ.జీ కాలనీ లో గల శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం విస్తరణ పనుల కొరకు గాను తన వంతు సహాయంగా 1,50,000/- ఒక లక్ష యాబై వేల రూపాయలను విరాళంగా దేవాలయం కమిటీకి అందచేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం విస్తరణ పనుల తన వంతు సహాయంగా 1,00,000/- లక్ష రూపాయలు మరియు కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి 50, 000/-రూపాయలు కలిపి మొత్తం 1,50,000/- ఒక లక్ష యాబై వేల రూపాయలు ఇవ్వడం జరిగినది అని, ఆలయ విస్తరణ నిర్మాణం లో నన్ను భాగస్వామ్య చేయడం చాలా సంతోషంగా ఉంది అని, అదృష్టం గా బావిస్తున్నాను, ఆలయ విస్తరణ నిర్మాణము పనులు త్వరితగతిన చేపట్టాలని,తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ్ రెడ్డి మరియు కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

## టిబిఎస్పి కి నిధులు కేటాయింపు పై హర్షం

**వ్యక్తం చేసిన శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్**



**కుత్బుల్లాపూర్ జూలై 26 (వార్తాప్రభ)** : ఈ బడ్జెట్ లో తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు నిధులు కేటాయించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం తరపున సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు 50 కోట్ల నిధులు మంజూరు చేసిన విషయాన్ని పత్రిక ద్వారా తెలుసుకున్న సందర్భంగా శుక్రవారం సూరారం కాలలోని వాసుదేవ ఆశ్రమంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ను నమ్ముకొని అప్పులు చేసి తమ పిల్లలను విదేశీ విద్య కోసం విదేశాలకు పంపించి సంవత్సర కాలంగా టీబిఎస్పి నుండి చేయూత కోసం ఎదురు చూస్తున్న కుటుంబాలకు, బెస్ట్ స్కీం కింద దరఖాస్తు చేసుకున్న సుమారు వేయి కుటుంబాలకు కలిపి 50 కోట్ల రూపాయలు కేటాయుంచడం వలన ఎంతో లబ్ది చేకూరుతుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అయితే గత ప్రభుత్వం పరిషత్ కు ఏటా 100 కోట్లు నిధులు కేటాయించారని అయితే ప్రస్తుత ప్రభుత్వం కూడా 100 కోట్లు నిధులు కేటాయిస్తుందని ఆశించామని కానీ గత సంవత్సర కాలంగా మానసిక వేదనతో గురౌతున్న కుటుంబాలకు ఊరట కల్పించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం యాబై కోట్లు కేటాయించడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. త్వరితగతిన తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు చైర్మన్ ను, ఇతర కార్యవర్గంతో పాటు జిల్లాకు ఒక ప్రతినిధిని నియమించి బ్రాహ్మణుల సంక్షేమానికి మరింత కట్టుబడి ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇట్టి నిధుల కేటాయింపు కోసం సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు, మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్కకు, సహకరించిన బ్రాహ్మణ సంఘం నాయకులకు పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతాపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ముఖ్య సలహాదారులు సర్వేపల్లి రమేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు గడ్డం రాంబాబు, హనుమంతరాయ శర్మ, సుబ్రహ్మణ్యస్వామి, జనమంచి శశికుమార్ శర్మ, సింహాచలం శ్రీధరాచార్యులు, హరి రాఘవేంద్ర, సాయిరాం, వెంకటరమణా చార్యులు, కోటేశ్వర్ రావు, ప్రభృతులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

## ఘనంగా రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి వేడుకలు

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి వేడుకలను బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయం ఎదుట ఘనంగా నిర్వహించారు.బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ సాహు మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ1894 నుండి 1922 వరకు కొల్హాపూర్ సంస్థానానికి రాజుగా ఉన్న చత్రపతి సాహు జీ మహారాజ్ 1902లో తమ సంస్థానంలో అట్టడుగు కులాల వారికి 50 శాతం ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించాలని చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారన్నారు.భారతదేశంలోనే మొట్టమొదటి సారి అట్టడుగు వర్గాల ప్రజలకు ప్రభుత్వ ఉద్యోగాలు చేసే అవకాశం కల్పించారని,తాను సింహాసనం అధిష్టించే నాటికే అన్ని రంగాల్లో బ్రాహ్మణులు నిండిపోవడం చూసిన సాహూ మహారాజ్ వెనుకబడిన కులాలు అంటే ఈ దేశంలో విద్యకు,అధికారానికి,ఆస్తికి,ముఖ్యంగా సామాజిక గౌరవానికి దూరంగా ఉన్న బహుజన కులాల ప్రజల జీవితాలు మారాలని రిజర్వేషన్లు అందించారని,వాటిని కొనసాగింపుగా అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచడం వల్ల నేటికీ మన సమాజంలో అణగారిన వర్గాల ప్రజలు రిజర్వేషన్లు అనుభవిస్తున్నారని కాబట్టి నేడు దేశంలోని బహుజనులంతా ఆయన జయంతిని రిజర్వేషన్ దినోత్సవంగా ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు,మాలోత్ వీరు నాయక్,గుడివాడ రాజేందర్,హరికృష్ణ,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ గ్రామ దేవత బొడ్రాయి నాభిశిల పునః ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం



**జగద్గిరిగుట్ట జూలై 26 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట మైసమ్మ నగర్ లో శ్రీ శ్రీ శ్రీ గ్రామ దేవత బొడ్రాయి నాభిశిల పునః ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి శుక్రవారం ముఖ్య అతిథిగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మహేందర్, సురేష్ రెడ్డి,పరశురామ్,పత్తి సతీష్, సాయినాథ్ నేత, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, సాయిలు, నాగదీప్ గౌడ్, మహేష్, శ్రవణ్, శివ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాలకు ముస్తాబవుతున్న నల్ల పోచమ్మ తల్లి ఆలయం



**కూకట్ పల్లి, జులై 26 (వార్తాప్రభ)**:బోనాల ఉత్సవాలకు భక్తులకు వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు సంక్షేమ సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.హనుమాన్ నగర్ లో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని,తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని వారు అన్నారు. బోనాల పండుగ తెలంగాణ ప్రజలకు ఎంతో ఆనందదాయకం,భక్తిమయమని, అమ్మని కొలిస్తే సకల సౌభాగ్యాలకు నెలవుగా భావించి పిల్లా పెద్దలు సంబరాలు జరుపుకుంటారన్నారు.కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో శ్రీ నల్లపోచమ్మ రేణుక ఎల్లమ్మ, శ్రీ చిత్తారమ్మ అమ్మలను చిత్తగించమని కొలుస్తుంటారన్నారు. ఆదివారం ఆషాడం బోనాల సందర్భంగా కాలనీలోని అమ్మవారి దేవాలయాలను వేప మామిడి బంతి చామంతి పూలతో,కొబ్బరి మట్టలు అరటి తోరణాలతో విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా అలంకరింప చేస్తున్నారనీ ఆబృందం పేర్కొంది.భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తల ఎత్తకుండా సౌకర్యవంతంగా సౌకర్యాలు కల్పిస్తున్నామని వారూ పేర్కొన్నారు. ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బోనాలు,పోతరాజుల విన్యాసాలు, శివసతుల నృత్యాలు, మేకపోతులు కోళ్లు బలి కార్యక్రమాలకు వసతులు కల్పిస్తున్న మన్నారు. ఈ సమావేశంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.విఠల్,ఎర్రన్న,రాములు,బి.విఠల్,కాసిం యాదవ్,రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## ఏపీ అప్పుల కుప్ప.. ఏది నిజం?

ఏపీ అప్పుల కుప్పగా మారిందని.. దీనిని సరిచేసేందుకు కొన్ని దశాబ్దాల కాలం పడుతుందని ప్రస్తుత సీఎం చంద్రబాబు చెప్పారు. తాజాగా అసెంబ్లీలో ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేసిన చంద్రబా బు రాష్ట్రంలో ఉన్న అప్పులను వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 9.74 లక్షల కోట్ల అప్పు ఉందన్నారు. దీనినిసరిదిద్ది.. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించాల్సి ఉందన్నారు. అయితే.. ఎన్నికలకు ముందు 14 లక్షల కోట్ల రూపాయల వరకు అప్పులు ఉ న్నాయని చంద్రబాబు సహా కూటమి పార్టీలు చెప్పాయి.కానీ, ఇప్పుడు అదే తప్పును 5 లక్షల కోట్లకు తగ్గించి.. 9.74 లక్షల కోట్లుగా చూపించారు. మరోవైపు.. తమ హయాంలో వాస్తవ అప్పు 5.18 లక్షల కోట్లేనని.. ఇతర కార్పొరేషన్లు.. మిగిలిన సంస్థల నుంచి తీసుకున్న అప్పులు కలిపితే.. 7.14 లక్షల కోట్ల కు మించదని వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ చెప్పుకొచ్చారు. ఒకవైపు ఆర్థిక శాఖపై అసెంబ్లీలో శ్వేత పత్రం విడుదల చేస్తున్న సమయంలోనే ఆయన మీడియా ప్రతినిధులతో మీటింగ్ పెట్టి వివరాలు వెల్లడించారు.ఇలా చూసుకున్నా.. 1.40 లక్షల కోట్ల వరకు తేడా ఉంది. మరి దీనిలో ఏది నిజం? ఎవరు చెబుతున్నది వాస్తవం..? అనేది ఆసక్తిగా మారింది. ఈ సమయంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చెప్పిన లెక్కలను చూస్తే.. ఇటీవల బడ్జెట్ ప్రవేశపెట్టిన మర్నాడే నిర్మలా సీతారామన్.. రాజ్యసభలో అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా ఏపీ అప్పులు 4.52 లక్షల కోట్లు ఉన్నాయని చెప్పారు. ఇక, దీనికి ముందు.. ఆర్బీఐ కేంద్రానికి ఇచ్చిన నివేదికలో కూడా 4.52 లక్షల కోట్లు అప్పులు చూపించింది.ఇతర మార్గాల్లో చేసిన అప్పులను కూడా పార్లమెంటులో పేర్కొంటూ.. ఆర్థిక శాఖ సహాయ మంత్రి వివరించారు. దీని ప్రకారం.. ఇతర మార్గాల్లో ఏపీ సమీకరించుకున్న అప్పులు 2.87 లక్షల కోట్లు. అంటే.. మొత్తం గా 7.39 లక్షల కోట్ల రూపాయలుగా ఉంది. ఇది కేంద్రం చెబుతున్న లెక్క. సో.. ఎలా చూసుకున్నా కొంత తేడా అయితే.. కనిపిస్తోంది. దీనిలో రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న లెక్క 9.74 లక్షల కోట్లు.. నిజమనుకోవాలా? జగన్ చెబుతున్న 7.14 లక్షల కోట్లు వాస్తవమని భావించాలా? లేక కేంద్రం చెబుతున్న 7.39 లక్షల కోట్లు నిజమనుకోవాలా? ఏదేమైనా.. అప్పులపై ఇంకా క్లారిటీ రాలేదనే చెప్పాలి.



కార్గిల్ విజయ్ దీవస్ సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన జవహర్ నగర్ బిజెపి నాయకులు **వార్తా ప్రభ , హైదరాబాద్**

## శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలోజాషువాకు నివాళి

**ఎస్వీయూ, తిరుపతి, జూలై 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ శ్రీశ్రీ కళావేదిక ఛైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్ ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా శాఖ అధ్యక్షుడు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి అరవ




జయపాల్ ఆధ్వర్యంలో, మహాకవి గుర్రం జాషువా వర్ధంతి సభ శుక్రవారం ఎస్వీ యూనివర్సిటీలో నిర్వహించారు. జాషువా చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు. "జాషువా జీవితం – సాహిత్యం" గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సాహితీవేత్త, శ్రీశ్రీ కళావేదిక తిరుపతి జిల్లా గౌరవాధ్యక్షుడు డా. వి.ఆర్. రాసాని, విశిష్ట అతిథిగా జాతీయ ఉపాధ్యక్షుడు, రాష్ట్ర అధ్యక్షుడు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, గౌరవ అతిథులుగా ప్రముఖ రచయిత, సీనియర్ జర్నలిస్ట్ దాసరి అమరేంద్ర, ఆంధ్రాబ్యాంక్ విశ్రాంత చీఫ్ మేనేజర్, సామాజిక కార్యకర్త గాది ప్రసాద్, ఎస్వీయూ ఏ. ఈ., కళాకారుడు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## కొంగమ్మ ప్రబోధ గీతిక




విష పూరితము ద్వేషము
పెంచుకున్న అనర్థము
మనసుల్లో నింపుకున్న
చెడిపోవును ఆరోగ్యము
ప్రమాదకారి గర్వము
దహించివేయును సర్వము
కలుగజేయును పతనము
అక్షరాల వాస్తవము
అమూల్యమైనది స్నేహము
చేయకూడదు ద్రోహము
చేస్తే కనుక అవుతుంది
క్షమించరాని నేరము
పెద్దల యెడల నిర్లక్ష్యము
దీవెనలకు ఆటంకము
ఇవ్వాలోయి గౌరవము
లేకుంటే అమానుషము

**-గద్వాల సోమన్న**
9966414580

## పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేయాలి

**అనంతపురం జూలై 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పరిశ్రమలు జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అని, జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో 49వ జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు.

## బీజేపీ ర్యాలీకి విద్యార్థులను పంపడం ఏమిటి?

■ కేబీఎన్ కాలేజీ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేసిన జి.కోటేశ్వరరావు ■ కార్గిల్ అమరవీరులకు నివాళి అర్పించడాన్ని స్వాగతిస్తాం ■ కానీ మతతత్వ పార్టీ కార్యక్రమానికి విద్యార్థులను పంపడం సరికాదని వెల్లడి



**విజయవాడ పశ్చిమ జులై 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బీజేపీతో కలిసి ఒక కాలేజీ యాజమాన్యం ఎలా ర్యాలీ నిర్వహిస్తుంది.. ఆ ర్యాలీకి విద్యార్థులను ఎలా పంపిస్తుంది... చదువుకోవడానికి పంపిన విద్యార్థులను మతతత్వ పార్టీ కార్యక్రమాలకు తరలించడం ఎంతవరకు సమంజసం... అని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావులి వన్‌టౌన్ కేబీఎన్ కాలేజీ యాజమాన్యంపై నిప్పులు చెరిగారు. ఈ విషయంలో కళాశాల విద్యార్థులకు రాజకీయ పార్టీల రంగు పులవడమేగా అంటూ ప్రిన్సిపాల్‌ను సూటిగా ప్రశ్నించారు .స్థానిక హనుమాన్‌పేటలోని దాసరి భవన్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ, బీజేపీ యువ మోర్చాతో కలిసి కేబీఎన్ కాలేజీ 'కార్గిల్ విజయ దివస్'ను నిర్వహించడం, దానికి విద్యార్థులను తరలించి ర్యాలీ చేయడంపై తీవ్ర అభ్యంతరం చెప్పారు. 'కార్గిల్ విజయ దివస్‌ను నిర్వహించడం మంచిదే. అమర జవాన్ల త్యాగం, స్ఫూర్తిని, దేశభక్తిని చాటే ఏ కార్యక్రమాన్ని అయినా మేం స్వాగతిస్తాం. ప్రతి ఒక్కరూ కూడా స్వాగతిస్తారు. కానీ అది కాలేజీ యాజమాన్యం.. విద్యార్థిలు నిర్వహించి ఉంటే బాగుండేది. బిజెపి పార్టీతో కలిసి కాలేజీ యాజమాన్యం నిర్వహించడంపైనే మేం అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాం. చదువుకోవడం కోసం తల్లిదండ్రులు ఫీజులు కట్టి తమ పిల్లలను కాలేజీకి పంపిస్తే... మీరు వారిని రాజకీయ పార్టీల కార్యక్రమాలకు తరలించడం ఎంతమాత్రం సరికాదు. ఈ విషయంపై కాలేజీ యాజమాన్యం, ప్రిన్సిపాల్ తక్షణమే సమాధానం చెప్పాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ విషయంపై అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది కూడా ఆలోచన చేయాలి. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సలహా ఇచ్చారు. అసలు కాలేజీల్లో విద్యార్థి సంఘాలను లేకపోవటం వల్లే ఇటువంటి విఫరీత ధోరణలు వచ్చాయి.' అని జి.కోటేశ్వరరావు అన్నారు.

## భగవంతుని సేవలో అందరం పాలుపంచుకుందాం..

■ దేవదేవుని ఆశీస్సులు రాష్ట్రంపై మెండుగా ఉండాలి... ■ ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో సుభిక్ష రాష్ట్రంగా రూపొందాలి.. ■ టీటీడీ నిత్యాన్నదాన పథకానికి కూరగాయల అందజేత ■ దాతలను అభినందించిన మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు




**విజయవాడ పశ్చిమ జులై 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సమాజంలో వివిధ వర్గాల వారు భగవంతుని అనుగ్రహం కోసం చేస్తున్న ఆరాధనతో సమానమైన సంతృప్తి లక్షలాది మందికి అన్న ప్రసాదం అందిస్తున్న స్వామివారి నిత్య అన్నదాన పథకానికి కూరగాయలు అందించడంలో కూడా ఉ ంటుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు అన్నారు. రాజీవ్ గాంధీ హెూల్సేల్ కూరగాయల వర్తక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కరెన్సీ నగర్ లోని క్యాంపు కార్యాలయం వద్ద నుంచి బయలుదేరిన వాహనానికి వచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో అధికారం చేపట్టిన ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంపై దేవ దేవుని ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో ప్రజానీకం సుఖ సంతోషాలతో జీవించేలా వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలు పొందేలా సుపరిపాలన అందించేందుకు ముఖ్యమంత్రి చేస్తున్న ప్రతి పనిలోనూ భగవంతుని ఆశీస్సులు మెండుగా ఉంటాయన్నారు. పదిమంది మేలు కోసం పనిచేసే ప్రతి ఒక్కరిపై భగవంతుడు అనుగ్రహం ఉంటుందన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రాణాలను కాపాడింది కూడా వెంకటేశ్వరుడేనని గుర్తు చేశారు. అంతటి మహిమాన్వితమైన దేవుని సన్నిధిలో లక్షలాది మందికి నిత్యాన్నదానం నిర్వహిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి అందిస్తున్న సేవలలో రాష్ట్రంలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని అభిలషించారు. భక్తులు స్వామివారి ప్రసాదాన్ని సాక్షాత్తు శ్రీ వెంకటేశ్వరస్వామి వారే భక్తుల కోసం పంపినట్టుగా భావించే స్థలంలో ఆహారం స్వీకరించేందుకు ప్రతి భక్తుడు ఇష్టపడతారన్నారు. ఇటువంటి సేవలకు సహాయ సహకారం అందిస్తున్న సత్యదేవ వెజిటబుల్స్ నిర్వాహకులను అభినందించారు.ధార్మిక కార్యక్రమాల నిర్వాహకులు మరడ నాగేంద్ర (నాగు) మాట్లాడుతూ దివంగత ధార్మికవేత్త మండవ కుటుంబరావు 2004లో ప్రారంభించిన ఈ మహెూజ్వల కార్యక్రమం ఆయన మరణానంతరం ఎంతోమంది సేవాతత్పరుల దాతృత్వంతో నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికి ఉండే మత విశ్వాసాల ఆధారంగా వారి వారి విశ్వాసాల ప్రకారం భగవదనుగ్రహం పొందడం కోసం చేసే సేవలలో ఆహారం పంపిణీ చాలా ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. ఇటువంటి సేవలు అందించేందుకు ఆర్థిక శక్తి తో పాటు భగవంతుని అనుగ్రహం కూడా ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేందుకు ఎంతోమంది దాతలు తనతో కలిసి రావడం భగవదనుగ్రహమేనన్నారు. లక్షలాది మందికి ప్రతిరోజు ఆహారాన్ని అందించడం ఎంతో కష్టమైన సేవ అని, అటువంటి సేవలో తమలాంటి స్వామి వారి భక్తులు కూడా పాల్గొనేందుకు అవకాశం కల్పించిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ బృహత్కార్యక్రమంలో అయ్యప్ప ట్రావెల్స్ అధినేత చిట్టిబాబు, మండవ శ్రీనివాస్, బి. దుర్గాప్రసాద్, ఆర్. సోమేశ్వరరావు, శీలంశెట్టి చిన్న, వర్రె అప్పారావు, ద్వారకానాథ్, మేడిచర్ల వెంకట్రావు తదితరులతో సహా పలువురు ధార్మిక, వాణిజ్య రంగ ప్రముఖులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలకు స్టేడియంను సిద్ధం చేయండి..

■ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన



**విజయవాడ పశ్చిమ జులై 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు.ఆగస్టు 15వ తేదీన స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న 78వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమానికి చేయవలసిన ఏర్పాట్లను శు క్రవారం జిల్లా కలెక్టర్ జి. సృజన, ఏపిఎస్‌పి డిఐజి బి. రాజకుమారి, నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్‌బాబు, మున్సిపల్ కమీషనర్ హెచ్ యం ధ్యాన చంద్ర లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదీన రాష్ట్ర స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఇంధిరాగాంధీ స్టేడియంలో నిర్వహించనున్నారన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్ మాన్యశ్రీ తో పాటు రాష్ట్ర మంత్రులు ఉన్నతాధికారులు వేడుకలలో పాల్గొంటారన్నారు. స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేసేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్, నగరపాలక సంస్థ, రెవెన్యూ, ఆర్‌అండ్ బి, ట్రాన్స్‌కో, ఫైర్, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను ప్రారంభించాలన్నారు. ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్‌ను క్రియేట్ చేసి స్టేడియంలో చేస్తున్న ఏర్పాట్లను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో నిర్వహించిన వేడుకలలో ఎదురైన లోటుపాట్లను గుర్తించి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏర్పాట్లపై జిల్లా అధికారులకు అప్పగించిన భాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ సృజన తెలిపారు. ఈ పరిశీలనలో ఆర్‌డివో బిహెచ్ భవాని శంకర్, డిసిపిలు గౌతమ్ శాలి, ఏబిటిఎస్ ఉదయరాణి, కె. చక్రవర్తి, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కాచవరం ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ



**ఇబ్రహీంపట్నం జూలై 26(వార్తా ప్రభ ప్రతినిధి):–** మండల పరిధిలోని కాచవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శు క్రవారం నాడు జిల్లా డిప్యూటీ ఇన్స్పెక్టర్ స్కూల్స్ ఉర్దూ రేంజ్ విజయవాడ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉర్దూ డి.ఐ సాధతుల్లా విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పరీక్షించారు.ప్రశ్నలు వేసి సమాధానాలను రాబట్టారు. విద్యార్థులకు విద్యకు సంబంధించి పలు సూచనలు సలహాలు అందజేశారు.పాఠశాలలో ఆవరణలో పచ్చదనం పరిశుభ్రతను పరీక్షించి నిర్వహణ తీరును అభినందించారు.కేంద్ర ప్రభుత్వం మరియు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్ష సప్తహ్ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యారాలు నాగమల్లేశ్వరి, ఉర్దూ ఉపాధ్యాయులు మొహమ్మద్ ఇర్ఫాన్ పాషా, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ నూర్జహాన్ పాల్గొన్నారు.

## అనాథ మానసిక రోగుల సేవలకు నూతన ఆంబులెన్స్ ప్రారంభం

మూడేళ్ళ గా అనాధలుగా వీధుల్లో తిరిగే మానసిక రోగులకు సేవలందిస్తున్న మనోబంధు ఫౌండేషన్ మనోబంధు ఫౌండేషన్ అనాధలకు అందిస్తున్న మరో అంబులెన్స్




**విజయవాడ పశ్చిమ జులై 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మానోబంధు ఫౌండేషన్ వారు దిక్కులేని మానసిక వైకల్య అనాధలకు మరొక కొత్త అంబులెన్సును ప్రారంభించడం చాలా సంతోషకరమని ఇండ్లాస్ శాంతివన్‌రిహాబిలిటేషన్ డైరెక్టర్ డాక్టర్ విశాల్ ఇండ్ల పేర్కొన్నారు. ఇండ్లాస్ హాస్పిటల్లో శుక్రవారం జరిగిన నూతన ఆంబులెన్స్‌ప్రారంభానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ విశాల్, జండా ఊపి ఆంబులెన్సును ప్రారంభించారు.మనదేశంలో 6 కోట్ల మంది పలురకాల మానసిక జబ్బులతో బాధపడుతున్నారని, వారిలో 10 లక్షలమందికిపైగా నిరాశ్రయులుగా, వీధుల్లో మురికి నీళ్ళు తాగుతూ, చెత్తనుండి ఆహారాన్ని తింటూ, అత్యంత దయనీయజీవితం గడుపుతున్నారని, అలాంటి వారిని చేరదీసి, షెల్టర్ హెూమ్లో ఉంచి, తర్వాత వారిని ప్రభుత్వ మానసికవైద్యశాలలో చేర్పించి, చికిత్స పూర్తయిన తర్వాత వారి స్వస్థాలకు చేర్పించే బాధ్యతను మనోబంధు సంస్థ తీసుకోవడంచాలా అభినందనీయమని డాక్టర్ విశాల్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.మనోబంధు సంస్థ మేనేజింగ్ ట్రస్టీ భూపతిరాజు రామక్రిష్ణంరాజు మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలలోసుమారు 1200 మంది అనాధ మానసిక రోగులను చేరదీసి వారికి చికిత్స అందేలా చేసి వారి స్వస్థలాలకుపంపడం జరిగిందని తెలిపారు. మన రాష్ట్రంలో ఇప్పటికే ఒక ఆంబులెన్స్ సేవలందిస్తుందని, ఈ రోజు దాతలసహకారంతో మరొక కొత్త అంబులెన్సును ఈ సేవలకు గాను, సమకూర్చుకున్నామని, భవిష్యత్తులో మన రాష్ట్రమంతటామరింత విస్తృత సేవలిందించేందుకు, ప్రభుత్వం, దాతలు సహకరించాలని అభ్యర్థించారు. మనోబంధు ట్రస్టీ,ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి అనాథ మానసిక రోగులకుసేవలందించేందుకు, ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందచేస్తే, మన రాష్ట్రంలో ఎక్కడ కూడా వీధుల్లోఅనాధ మానసిక రోగులు తిరగకుండా చేయడం మనోబంధు సంస్థ ఆశయమని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలోమానసిక వైద్యులు డాక్టర్ శ్రీపతి సంతోష్ గౌడ్, డాక్టర్ ఊహ మానస, డాక్టర్ ఇండ్ల స్వప్న పలువురు పోస్టుగ్రాడ్యుయేట్‌ట్రైనీ డాక్టర్లు, సైకాలజిస్టులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేదాద్రి శ్రీ స్వామి వారి షాపులు-సైట్స్ లైసెన్సులకు బహిరంగ వేలము పాటలు



**జగ్గయ్యపేట జులై 26 (వార్తప్రభ)** మండలం లో వేదాద్రి గ్రామములో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు చెందిన (1) కొబ్బరి చిప్పలు ప్రోగుచేసుకొను లైసెన్సు (2) తులసీ-పూలు అమ్ముకొను లైసెన్సు (3) కూల్ డ్రింక్స్, పటములు, బొమ్మలు అమ్ముకొనుటకు (4) కొబ్బరి కాయలు-కిరణా సామాగ్రి అమ్ముకొను లైసెన్సులకు 1 సం.ము కాలపరిమితికి నడుపుకొనుటకు శుక్రవారం ఉదయం గం.11.00 ల నుండి దేవస్థాన కార్యాలయము నందు సదరు దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వి ఎల్ ఇందిరాదత్తు అధ్వర్యములో, పి. ఫణి కుమార్, తనిఖీదారు, నందిగామ డివిజన్, ఎన్.టి.ఆర్ జిల్లా వారి పర్యవేక్షణలో సీల్డు టెండరు-కం-బహిరంగ వేలము పాటలు, ఇ-టెండర్లు నిర్వహించగా కూల్ డ్రింక్స్, పటములు, బొమ్మలు అమ్ముకొను లైసెన్సుకు రు.19,05,000/- లు, కొబ్బరి కాయలు-కిరణా సామాగ్రి అమ్ముకొను లైసెన్సుకు రు.32,65,000/- లు హెచ్చుపాటలు వచ్చినవి. ఈ రెండు లైసెన్సులపై గత సంవత్సరం కన్నా హెచ్చుపాట రు. 7,70,000/- లు పెరిగినది. ఈ 2 లైసెన్సులకు ఇ-టెండర్లు నిర్వహించగా సదరు టెండర్లు నందు ఎవరు పాల్గొనలేదు. మిగిలిన రెండు లైసెన్సులుకు అనగా కొబ్బరి చిప్పలు ప్రోగుచేసుకొను లైసెన్సు, తులసీ-పూలు అమ్ముకొను లైసెన్సులకు ఎవరు వేలముపాటలలో పాల్గొనని కారణంగా వాయిదా వేయడమైనది. ఈ బహిరంగ వేలము, టెండర్ల నిర్వహణకు దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త ప్రతినిధి పి. రామ్ ప్రసాద్ పాల్గొన్నారని దేవస్థాన కార్యనిర్వహణాధికారిణి శిరపరపు హేమలతదేవి తెలియజేసారు.

## క్వారీ కార్మికులకు రక్షణ కల్పించాలి – సీఐటీయూ డిమాండ్




**ఇబ్రహీంపట్నం, జూలై 26 (వార్తా ప్రభ ప్రతినిధి):–** క్వారీల్లో భద్రతా చర్యలు చేపట్టి కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఎం.మహేష్ డిమాండ్ చేశారు. క్వారీల్లో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని కోరుతూ శుక్రవారం ఇబ్రహీంపట్నంలో సీఐటీయూ నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్వారీ కార్మికులకు కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. క్వారీ యాజమాన్యాల నిర్లక్ష్యం వల్ల కార్మికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గనులు, రెవెన్యూ, కార్మిక శాఖలు తక్షణమే వారిలో జరుగుతున్న ప్రమాదాలపై తనిఖీలు నిర్వహించి కార్మికుల ప్రాణాలు కాపాడాలని కోరారు. కార్మికులు కట్టు బానిసల్లాగా క్వారీల్లో పనిచేస్తున్నారని చెప్పారు. కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, రూ.50 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, దీనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న కమిషనర్

**లోతట్టు ప్రాంతాల వాడ వాడల పర్యటన - విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర ఐఏఎస్**



**విజయవాడ పశ్చిమ జులై 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర ఐఏఎస్ తన పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం లోతట్టు ప్రాంతమైన 17వ డివిజన్ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా 17వ డివిజన్ శాంపుల్ బిల్డింగ్ దగ్గర నుండి మొదలై వాడవాడల తిరిగి ప్రజలను వాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు వాళ్ళ ఇంటి ముందున్న మురుగునీటి సమస్యను కమిషనర్ ధ్యాన చంద్రకి వివరించగా, వాళ్లకి ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలను సిద్ధం చేసి తమ వద్దకు తీసుకురావాలని అన్నారు. ఆ డివిజన్ మొత్తం పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని, ప్రజలు తీసే వ్యర్థాలు అయితే ప్రజలకు రోడ్డు మీద వ్యర్థాలు పడేయడం వల్ల కలిగే సమస్యల గురించి అవగాహన కల్పించాలని, కార్పొరేషన్ తీయాల్సిన వ్యర్థాలు ఉంటే వెంటనే తగిన చర్యలు తీసుకుని తీసివేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఆలాగే కమ్యూనిటీ పబ్లిక్ టాయిలెట్స్ లోని మరుగుదొడ్ల పరిశుభ్రత, నీటి సరఫరాని పరిశీలించారు, ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని కేర్ టేకర్లకు ఆదేశాలు ఇచ్చారు. ఆ ప్రాంతంలో గల సైడ్ డ్రైన్ లో పుడుకుపోయిన వ్యర్థాలను గమనించి, సైడ్ డ్రైన, మేజర్ ఔటఫాల్ డ్రైన్ లలో పూడికలను ఎప్పటికప్పుడు పరిశుభ్రపరచాలని, ప్రజలకు కూడా వ్యర్థాలను కేవలం విజయవాడ నగరపాలక సంస్థ వ్యర్థ సేకరణ వాహనం వచ్చినప్పుడే వ్యర్థాలను వెయ్యాలని అక్కడున్న స్థానికులకు ప్రజారోగ్య సిబ్బంది తెలపడమే కాకుండా సైడ్ డ్రైన్ లలో నిరంతరం మురుగునీరు ఇళ్ల వద్ద చేరే అవకాశమే ఉండదని అన్నారు. ఈ పర్యటనలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతో పాటు జోనల్ కమిషనర్ 3 శివరామకృష్ణ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్-3 డాక్టర్ బాబు శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-3 జీ సామ్రాజ్యం, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ రజియ షబీన, సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు

# ఇళ్లను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**45వ డివిజన్ లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం**



**విజయవాడ పశ్చిమ, జూలై 26: (వార్తా ప్రభ ప్రతినిధి)**పరిసరాల పరిశుభ్రతకు సంబంధించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమం శుక్రవారం 45వ డివిజన్ లోని రాము క్వారీలో నిర్వహించారు. సచివాలయం స్పెషల్ ఆఫీసర్ చంద్రబోస్, 45 డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఏ. వెంకటేశ్వరావు, శానిటరీ మేస్త్రి కొండా రామిరెడ్డి, సచివాలయం సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ స్థానిక ప్రజలకు ఫ్రైడే డ్రై డే ఆవశ్యకతను వివరించారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాలు మేరకు డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు తమ పరిసరాల ప్రాంతాలను ఎల్లప్పుడూ పరిశుభ్రం గా ఉంచుకోవాలని, త్రాగే మంచి నీళ్లు కాచి వడపెట్టుకొని త్రాగాలని తెలియచేశారు. వర్షాకాలంలో సీజనల్ గా వచ్చే మలేరియా, డయేరియా, కలరా, చికెన్ గున్యా తదితర వ్యాధులు నుండి సురక్షితంగా ఉండాలంటే రోడ్లు, వీధులు, మురుగు నీటి కాలువలలో చెత్తను వేయరాదని చెప్పారు. ఈ వ్యాధులకు కరకాలైన దోమలను నిర్మూలించాలని, వర్షపు నీటిని పాత కుండీలు, కుండలలో, టైర్లలో లేకుండా పరిసరాలను స్వచ్ఛంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం సచివాలయ సెక్రటరీలు, సిబ్బంది, ఏ ఎన్ ఎం లు, ఆశా వర్కర్స్ సిబ్బంది, డివిజన్లోని పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గమ్మ కి 31 గ్రాముల బంగారు నాణెం బహుకరణ



**విజయవాడ పశ్చిమ జులై 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై శుక్రవారం యూసఫ్ గూడ, హైదరాబాద్ కు చెందిన కొమ్మరాజు శివరామ కృష్ణ మరియు కుటుంబసభ్యులు శ్రీ అమ్మవారికి ఆలయమునకు కానుకగా 31 గ్రాములు బరువు గల బంగారు కాయిన్ ను ఆలయ అధికారులను కలిసి దేవస్థానమునకు అందజేశారు. ఆలయ అధికారులు దాత కుటుంబమునకు శ్రీ అమ్మవారి దర్శనము కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

# 44వ డివిజన్లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాలు మేరకు ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహణ



**విజయవాడ పశ్చిమ జూలై 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 44 వ,డివిజనులో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం - రోగాలను తరిమికొడదాం అనే కార్యక్రమం శుక్రవారం ఉదయం 44 వ డివిజన్ లోని అప్పలస్వామి క్వారీ పెద్ద సాయిబాబా గుడి వద్ద నుండి స్థానిక కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి దుర్గారావు శ్రీకారం చూడుతూ ప్రజలు మీ పరిసరాల ప్రాంతాలను ఎల్లప్పుడూ పరిశుభ్రం గా ఉంచుకోవాలని మరియు త్రాగే మంచి నీళ్లు కాచి వడపెట్టుకొని త్రాగాలి అని ప్రతి ఒక్కరికీ తెలియజేస్తూ ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పించారు. అలాగే మీ కుటుంబ సభ్యుల ఆరోగ్యమే మహాభాగ్యం అని ఈ వర్షాకాలంలో సీజనల్ గా వచ్చే మలేరియా, డయేరియా, కలరా, చికెన్ గున్యా తదితర వ్యాధులు నుండి సురక్షితంగా ఉండాలంటే రోడ్లు, వీధులు, మురుగు నీటి కాలువలలో చెత్తను వేయరాదని ఈ వ్యాధులకు కరకాలైన దోమలను నిర్మూలించాలని, వర్షపు నీటిని పాత కుండీలు, కుండలలో, టైర్లలో లేకుండా పరిసరాలను స్వచ్ఛంగా ఉంచేలా ప్రజలకు తెలియ జేశారు. అలానే నగరపాలక సంస్థ ఫాగింగ్ కార్యక్రమం కూడా చేపట్టిందని నగర పౌరులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను డివిజన్ గడప గడప కు వెళ్లి కరపత్రాలద్వారా తెలియపర్చడమైనది. ఈ కార్యక్రమం లో శానిటరీ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్ , సచివాలయ సెక్రటరీస్ సిబ్బంది ఏ ఎన్ ఎమ్ లు వెంకటరమణ,త్రివేణి,మరియు ఆశా వర్కర్స్ సిబ్బంది, డివిజన్లోని పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాకంబరిగా దర్శనమిచ్చిన నాగ సత్తెమ్మ అమ్మవారు



**జగ్గయ్యపేట జులై 26 (వార్తప్రభ)**పట్టణ సమీపంలోని విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ మైన్స్ క్వార్టర్స్ సమీపంలో గల శ్రీ నాగ సత్యమ అమ్మవారికి శాఖంబరి అలంకారాన్ని నిర్వహించారు. ఆషాడ మాసం శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ఉదయం పంచామృత అభిషేక అర్చన అనంతరం భక్తుల సహకారంతో వివిధ రకాల కూరగాయలు పళ్ళతో అమ్మవారిని శాకంబరీగా అలంకరించారు. వి ఎస్ పి, జే ఎల్ ఎమ్ ఇన్చార్జి నాగరాజు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ ప్రముఖులు పి ఆర్ కె రాజు ,కృష్ణమూర్తి, జె వి ఎస్ డి ప్రసాద్, ఎం సన్యాసిరావు తదితర భక్తులు పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# ప్రజలను మలేరియా, డెంగ్యూ జ్వరాలు నుండి కాపాడేందుకే -"ఫ్రైడే డ్రైడే"

❑ విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఐఏఎస్



**విజయవాడ పశ్చిమ జులై 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజలను దోమ కాటు వల్ల జరిగే మలేరియా, డెంగ్యూ జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యాన చంద్ర ఐఏఎస్ "ఫ్రైడే డ్రై డే" అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 64 డివిజన్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం ద్వారా ప్రజలకు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా జ్వరాల బారిన పడకుండా అవగాహన కల్పించడానికి విజయవాడ నగరపాలక సంస్థ విస్తృతంగా పనిచేస్తుందని, ప్రతి డివిజన్లో కార్పొరేషన్ సిబ్బంది ప్రజల ఇంటి వద్దకే వెళ్లి అక్కడ నిలువ ఉన్న నీళ్లను పరిశీలించి, దోమల లార్వా పెరగకుండా అరికట్టేందుకు చేపట్టాల్సిన చర్యలు, ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా, వారిని జ్వరాల బారిన పడకుండా చేస్తున్నారని అన్నారు. వర్షాకాలంలో పడుతున్న వర్షాల వల్ల ప్రజలకు తెలియకుండానే వాళ్ళ పరిసరాల్లో నీళ్లు నిలువ ఉండే అవకాశాలు ఉంటాయి కాబట్టి వాటిని గుర్తించి, ఆ నీటి నిలవల వల్ల జరిగే ప్రమాదాల గురించి వాళ్ళకి తెలియపరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యాన చంద్ర ఐఏఎస్ తోపాటు, అడిషనల్ కమిషనర్ జనరల్ డాక్టర్ ఏ మహేష్, అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నవళి, జోనల్ కమిషనర్లు రమ్య కీర్తన, ప్రభుదాస్, శివరామకృష్ణ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ రామ కోటేశ్వరరావు, డాక్టర్ బాబు శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్లు, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

❑ మాజీ సైనికులకు ఘన సత్కారం ❑ జిల్లా సైనిక సంక్షేమ అధికారిణి డాక్టర్ కె. కళ్యాణ వీణ



**విజయవాడ పశ్చిమ జూలై 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కార్గిల్ యుద్ధంలో దేశం కోసం పోరాడి పాకిస్థాన్‌పై విజయం సాధించడంలో అసువులు బాసిన వీర సైనికుల త్యాగాలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని వారిని స్ఫూర్తిగా తీసుకుని దేశ రక్షణలో ప్రతీ ఒక్కరు భాగస్వామ్యం కావాల్సి ఉందని జిల్లా సైనిక సంక్షేమ అధికారిణి డాక్టర్ కె.కళ్యాణవీణ తెలిపారు. 2 5 వ కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని నగరంలోని జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో రిట్మెర్డ్ సర్జన్ లెఫ్టినెంట్ కమాండర్ జిల్లా సైనిక సంక్షేమ అధికారిణి డాక్టర్ కె. కళ్యాణ వీణ మాజీ సైనికులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దొడ్డిదారిన భారత భూభాగాన్ని అక్రమించుకోవాలని చూసిన పాక్ సైనికులకు మన సైనికులు "అపరేషన్ విజయ్" పేరిట భారత ప్రతాపాన్ని రుచి చూపించారన్నారు. ఇరు దేశాల మధ్య చోటు చేసుకున్న ప్రతిగతణలో యుద్ధానికి దారి తీయగా ఎట్టకేలకు పాకిస్థాన్ అక్రమించుకున్న భారత భూభాగాన్ని తిరిగి స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. కార్గిల్ యుద్ధ సమయంలో ముష్కరులను తరిమికొట్టి భారత భూభాగంపై త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడిరచడంలో భారత సైనికులు ఎంతో పోరాట పట్టిమను చూపారన్నారన్నారు. కార్గిల్ యుద్దంలో సమయంలో అనేక మంది సైనికులు దేశం కోసం వీర మరణం పొందరన్నారు. కార్గిల్ విజయాన్ని పురస్కరించుకుని ప్రతీ ఏడాది జూల్కై 26వ తేదీన కార్గిల్ విజయ్ దివస్‌ను జరుపుకోవడం జరుగుతుందన్నారు. యుద్ద సమయంలో దేశం కోసం విరోచితంగా పోరాడిన జిల్లాకు చెందిన మాజీ సైనికులను సత్కారించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నారన్నారు. వీర మరణం పొందిన జవాన్లు, మాజీ సైనికుల పోరాట పట్టిమను స్ఫూర్తిగా తీసుకుని దేశ రక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని కోరారు. మాజీ సైనికులు వారి కుటుంబ సభ్యులను సైనిక సంక్షేమ నిధికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించి దేశం కోసం పోరాడిన మాజీ సైనికులను వారి కుటుంబ సభ్యులకు అదరించాలని జిల్లా సైనిక సంక్షేమ అధికారిణి డాక్టర్ కె. కళ్యాణ వీణ కోరారు. ఈ సందర్భంగా కార్గిల్ యుద్దంలో సేవలు అందించిన మాజీ సైనికులు సుబేదార్ మేజర్, కె. రామకృష్ణారావు నాయబ్ సుబేదార్లు జి. శివనాగేశ్వరరావు డి. శ్రీకృష్ణ ప్రసాద్, జూనియర్ వారెంట్ ఆఫీసర్ సిహెచ్ సత్యశ్రీనివాస్ హవిల్దార్ జి.వెంకటేశ్వరరావు కె. శ్రీధర్ సార్జెంట్ జి.ఎన్.వి.వి. ప్రసాద్ సిహెచ్ శివ పరమేశ్వరరావు నాయక్ ఉమామహేశ్వరరావు ఆల్ఫ్రడ్ వాసపోగు లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సైనికుల కుటుంబ సభ్యులు, జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గమ్మ నిత్యాన్నదాన ట్రస్ట్ కి విరాళం అందజేత



**విజయవాడ పశ్చిమ జూలై 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై శుక్రవారంగుంటూరు వారి వీధి, కృష్ణ లంక, విజయవాడకు చెందిన కోట వేణుగోపాల్ మరియు కుటుంబసభ్యులు రూ. 1,00,116/-లను శ్రీ అమ్మవారి ఆలయం నందు జరుగు శాశ్వత అన్నదానమునకు విరాళముగా ఆలయ అధికారులను కలిసి అందజేశారు. శ్రీ అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటం అందజేశారు.

# 31న కళ్యాణదుర్గం పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు




**కళ్యాణదుర్గం జులై 26 (వార్తప్రభ)** కళ్యాణదుర్గం బోరంపల్లి సమీపంలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈనెల 31న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ శ్రీధర్ కుమార్ శుక్రవారం విలేఖరులకు తెలిపారు. 10వ తరగతి పాసై ఆసక్తిగల విద్యార్థులు ధ్రువీకరణ పత్రాలతో ఈనెల 29లోపు కళాశాలలో అందించాలన్నారు. దీనికి సంబంధిన విద్యార్థులు వివిధ సర్టిఫికెట్లతో పాటు కోర్సు ఫీజు రూ. 5, 800లతో విద్యార్థులు హాజరుకావాలన్నారు.

# అసెంబ్లీలో గాజులదిన్నె ప్రాజెక్ట్ గూర్చి మాట్లాడిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



**గోనెగండ్ల.జూలై 26.(వార్తాప్రభ ప్రతినిధి) :** వైసీపీ పాలనలో గాజులదిన్నె ప్రాజెక్టు విషయంలో జరిగిన అవినీతిని గూర్చి అసెంబ్లీలో మాట్లాడినా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే శ్రీ డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర రెడ్డికి టిడిపి మండల ఉపాధ్యక్షుడు ఎన్.వి. రామాంజనేయులు,టిడిపి సీనియర్ నాయకులు గాజులదిన్నె హనుమంతు, కృష్ణమ నాయుడు, శ్రీధర్ నాయుడు,రంగస్వామి నాయుడు, నూర్ అహ్మద్, గాజులదిన్నె సంజన్న కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలో ఒక క్యూసెక్కు నీటిని ఏ ఒక్క రోజు కూడా వినియోగించకుండానే మరో ఒక మీటర్ ఎత్తును పెంచి వాటికోసం పనులు చేపట్టడం వెనుక రైతులు, ప్రజల ప్రయోజనాల కంటే నిధులను దండుకునే కుట్ర జరిగిందని దీనిపై విచారణ జరపాలని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని కోరడం సంతోషదాయకమని అన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని గాజులదిన్నె ప్రాజెక్టు రిజర్వాయర్ పనితీరుపై అసెంబ్లీలో ఎమ్మెల్యే బీవీ చర్చించడం ఆనందదాయకం అని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి గారు గాజులదిన్నె ప్రాజెక్టు రిజర్వాయర్ నిర్వహణ తీరు గురించి ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లడం శుభపరిణామం అని అన్నారు. అదే విధంగా జరిగిన పనులు మాయమైన నిధుల విషయంపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అసెంబ్లీ సాక్షిగా ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడుని కోరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు గారు ఎమ్మెల్యే బీవీ అడిగిన దానికి సమాధానం ఇస్తూ ప్రాజెక్టు ద్వారా నీరు అందుబాటులో లేకపోయినా కేవలం మట్టి పనులు చేసే ఉద్దేశంతో ఒక మీటర్ పెంచారని కానీ దీనివల్ల ఎన్ని టీఎంసీల నీరు అందుతుందని విషయాన్ని మాత్రం లెక్కలు వేయకపోవడం ఇందులో రాజకీయ కోణం ఉందన్నారు. ఈ ప్రాజెక్టు గేట్లు రూపంలో విషయంపై ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి గారు ఆందోళన వ్యక్తం చేశారని, భారీ వర్షం కురిస్తే ఆయకట్టు రైతులకు గ్రామాల ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతున్న విషయాన్ని కూడా తమ దృష్టికి తెచ్చారని, అందువల్ల ప్రాజెక్టు రిజర్వాయర్ లో మిగిలిన పనులను పూర్తి చేయిస్తామని మంత్రి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా దీనికి సంబంధించిన అధికారులను కూడా విచారిస్తామని అంతేగాక పూర్తిస్థాయిలో విచారించి తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అసెంబ్లీ సాక్షిగా హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మదీనా సాహెబ్,, పోల్కల్ వెంకటేశ్వర్లు,గాజులదిన్నె చంద్రన్న, గోకారి శేషు, ఎన్నే కంద్ల బజారి, వినోదు, చంద్రశేఖర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ యాప్ ల తో మోసం













**జగ్గయ్యపేట జులై 26 (వార్తప్రభ)** అధిక వడ్డీ ఆశ చూపి ఆన్లైన్ యాప్ తో మోసం చేస్తున్న డేటామీర్ ఏఐ అనే సంస్థ. ఆన్లైన్లో పెట్టుబడి పెడితే మూడు రోజులలో 300కు 400 ఇస్తామని, 3000వేలకు వారం రోజులలో 5292/-. ఇలా 15 వేలకు25రోజులలో 26625/- ఇస్తామని. చెబితే వేళల్లో, లక్షల్లో ఆన్లైన్ యాప్ లకు జమ చేసి. తెలిసిన వారిని జాయిన్ చేస్తే మంచి లాభాలు ఉంటాయని. తెలిసిన వారిని జాయిన్ చేసి చివరకు మోసపోయామని గ్రహించిన కొందరు జగ్గయ్యపేట వాసులు మీడియాకు సమాచారం తెలియజేశారు. ఆన్లైన్ యాప్ ల పట్ల ప్రభుత్వం ఎన్నో రకాలుగా అవగాహన కల్పిస్తున్నప్పటికీ అధిక వడ్డీ ఆశతో కుటుంబంలో భర్తలకు తెలియకుండా భార్యలు, భార్యలకు తెలియకుండా భర్తలు ఆన్లైన్ యాప్ లకు చెల్లించి చివరకు మోసపోయామని తెలుసుకొని. కుటుంబ సభ్యులకు తెలిస్తే ఇబ్బంది అవుతుందని కనీసం పోలీసులకు ఫిర్యాదు చేయటానికి వెనకడుగు వేస్తున్నట్లు సమాచారం. అయితే తమలా ఎవరూ మోసపోకూడదని ఉద్దేశంతో పట్టణానికి చెందిన మహిళ మీడియాకు సమాచారం ఇచ్చారు. ఎవరు తమలా ఆన్లైన్ యాప్ లను నమ్మి మోసపోవద్దని ఆమె ప్రజలను కోరారు. ఈమె తెలిపిన సమాచారం ప్రకారం ఈ గ్రూపు ద్వారా సుమారు ఐదున్నర కోట్లు ప్రజలు నష్టపోయినట్లు సమాచారం. మరియు యాప్ పేరు మార్చి టిఎ రోబోట్ ప్రోడక్ట్ అని ఇంకా అనేక మందిని మోసం చేయాలని చేస్తున్నట్లు తెలుస్తోంది.

# కెసిఆర్ పాలనలో పరవళ్ళు తొక్కిన గోదారమ్మ!!

■ “చందర్” పడవ పోటీలను చూసి పరవశించిన కోల్ బెల్ట్ ■ వనరులను వాడుకోలేని అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వం
■ రైతుల ఆగ్రహానికి ప్రభుత్వంకు తిప్పలు తప్పవు
■ కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 26 (వార్తాప్రభ ప్రతినిధి)** కెసిఆర్ పాలనలో పరవళ్ళు తొక్కిన గోదారమ్మ నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎండిపోయి పిల్ల కాలువలను తలపిస్తున్నదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు మాజీ పురపాలక, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్). ఈ మేరకు శుక్రవారం మేడిగడ్డ బ్యారేజ్ సందర్శనకు వెళ్తున్న క్రమంలో గోదావరి నది వంతెనపై ఆగి నదిని పరిశీలించిన అనంతరం మీడియాతో కేటీఆర్ మాట్లాడుతూ...... తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సహజ వనరు అయిన సాగునీరును రైతులకు మూడు పంటలకు సరిపడా అందించే విధంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి వివిధ స్టోరేజ్ డ్యాముల ద్వారా నీటిని రివర్స్ పంపింగ్ పద్ధతిన నిలువ చేసిన ఘనత నేడు కానరావడం లేదని అన్నారు. గోదావరి నది నిండుకుండలా 110 కిలోమీటర్లు ఉన్న సమయంలో నాటి రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పడవ పోటీలను అంగరంగ వైభవంగా నిర్వహించారని, ఆ పోటీలను చూసి కోల్ బెల్ట్ ప్రజలు పరవశించిపోయారని అన్నారు. ప్రజలు తమ కుటుంబ సభ్యులతో సరదాగా నది వంతెన పైకి వచ్చి పరవళ్ళు తొక్కుతున్న గోదారమ్మను చూసి పరవశించే పరిస్థితులు నేడు ఎందుకు కానరావడం లేదని ప్రశ్నించారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురి అవుతుందని అన్నారు.



# మతి స్థిమితం లేని వ్యక్తికి సపర్యలు, ఆసుపత్రికి తరలింపు



**విజయవాడ పశ్చిమ జూలై 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మతి స్థిమితం లేని ఓ అభాగ్యునికి సపర్యలు చేసి ఆసుపత్రికి తరలించిన కార్పొరేటర్ మానవత్వాన్ని చాటుకున్నారు. శుక్రవారం జరిగిన ఈ సంఘటన వివరాలు ఇంకా ఉన్నాయి. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 37 వ,డివిజనులో తాటాకుల వారి వీధిలో మతి స్థిమితం లేని వ్యక్తి నిస్సహాయ స్థితిలో ఉండగా 2 టౌన్ కానిస్టేబుల్ వినయ్, స్థానికులు 52 వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు చంటికి సమాచారం ఇవ్వగా ఆ వ్యక్తిని కార్పొరేటర్ చంటి సపర్యలు చేసి 108 అంబులెన్స్ లో శంకర్ అనే వ్యక్తి ద్వారా గవర్నమెంటు హాస్పిటల్ పంపారు. అక్కడ చికిత్స పొందుతూ వ్యక్తి స్వాంతన పొందాడు.

# కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న డేవిడ్ రాజుకు ఘన సన్మానం.

❒ ఏలూరు జిల్లా మొత్తంలో ఒకే ఒక్కడు జంగం డేవిడ్.



**కైకలూరు జూలై 26 (వార్తా ప్రభ)** నేడు కార్గిల్ విజయ్ దివస్ 25వ వార్షికోత్సవం సందర్భంగా కార్గిల్ యుద్ధం లో పాల్గొన్న జంగం డేవిడ్ రాజు ను ఘనంగా సన్మానించిన ఆరుతెగలపాడు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, టిడిపి నాయకులు జక్కుల విజయ్ కుమార్..నేడు కార్గిల్ విజయ్ దివస్ 25వ వార్షికోత్సవం సందర్భంగా ఆరుతెగలపాడు ప్రభుత్వ పాఠశాలలో కార్గిల్ యుద్ధంలో పాల్గొని విజయం సాధించడంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడిన జంగం డేవిడ్ రాజు ను ఘనంగా సత్కరించారు. అనంతరం డేవిడ్ రాజు మాట్లాడుతూ యుద్ధం లో పాల్గొనే అవకాశం అందరికీ దొరకదు, కానీ కానీ విజయ్ దివాస్ అంటే కార్గిల్ యుద్ధం లో పాల్గొనే అవకాశం నాకు దొరకడం చాలా అదృష్టం. ఆ యుద్ధంలో చాలా మంది కాళ్ళు, చేతులు, తల అనగా ప్రాణాలు కోల్పోయారు, కానీ ఇదే కార్గిల్ యుద్ధంలో విజయం సాధించి ఇంత ఆరోగ్యంగా మీ ముందు నిలబడి ఉన్నానంటే మా తల్లిదండ్రుల ఆశీస్సులు, గురువుల దీవెనలు, ఆ దేవుని దయ వల్ల ఇలా మీకు కార్గిల్ యుద్ధం గురించి వివరించగలిగాను అని అన్నారు.

# పొలం సరిహద్దు రాళ్లను ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు



**కళ్యాణదుర్గం జూలై 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బ్రహ్మసముద్రం మండలం ఎర్రకొండాపురం గ్రామ శివారులో వైసీపీ నాయకుడు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ రామాంజనేయులు పొలంకు వేసిన సరిహద్దు రాళ్లను గుర్తు తెలియని దుండగులు శుక్రవారం ధ్వంసం చేశారు. గుర్తుతెలియని దుండగులు సుమారు 10 రాళ్లను ధ్వంసం చేశారు. దీంతో బాధితుడు పోలీస్ స్టేషన్ లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోల్స్ ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆయన కోరారు.

# అనుమంచిపల్లి ఇసుక స్టాక్ పాయింట్ నందు అక్రమాలు గుర్తించిన స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో

## అనధికారికంగా విధులను నిర్వహిస్తున్న షేక్ సైదా ప్రభుత్వ ఆదాయం కి గండి కొడుతున్న వైనం



**జగ్గయ్యపేట జులై 26 (వార్తప్రభ)**స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ జగ్గయ్యపేట మరియు వారి సిబ్బంది గురువారం అనుమంచిపల్లి ఇసుక స్టాక్ పాయింట్ నందు తనిఖీలు నిర్వహించగా స్టాక్ యాడ్ లో అనధికారికంగా విధులను నిర్వహిస్తున్న షేక్ సైదా అనే ప్రైవేటు ప్రైవేటు వ్యక్తిని గుర్తించటం జరిగింది. సాధారణంగా ఇసుక కావలసిన వినియోగదారులు స్టాక్ యార్డ్ వద్దకు వచ్చి అక్కడ మైనింగ్ డిపార్ట్మెంట్ వారు ఏర్పాటు చేసినటువంటి స్వైపింగ్ మిషన్లో క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి ఆన్లైన్లో ప్రభుత్వమునకు నగదును చెల్లించి ఇసుకను పొందవలసి ఉంటుంది. కానీ ఈ ప్రైవేటు వ్యక్తి ఇసుక వినియోగదారుల నుంచి ఫోన్ పే ద్వారా తన వ్యక్తిగత అకౌంట్ కి సొమ్ములను స్వీకరిం చడమే కాకుండా ఆ తరువాత వాటిని ప్రభుత్వ ఖాతాకు చెల్లించి రసీదు ఇచ్చే క్రమంలో అక్రమాలకు పాల్పడుతున్నట్లు నిర్ధారణ అయినది. స్వైపింగ్ మిషన్ ద్వారా రసీదు తీసే క్రమంలో ఒకే ట్రాన్సాక్షన్ కు సంబంధించి మర్చంట్ రసీదు కార్డు హోల్డర్ రసీదు అనే రెండు రసీదులను జనరేట్ చేసి తన ప్రైవేట్ ఖాతాకు సొమ్ములు చెల్లించిన వారికి ఎవరికి వారికి విడివిడిగా రసీదులు ఇవ్వకుండా ఒక వ్యక్తికి సంబంధించిన రసీదు యొక్క రెండవ కాపీని రెండో వ్యక్తికి ఇస్తున్నాడని గుర్తించడం జరిగింది. అనగా ఒక వ్యక్తి చెల్లించిన నగదు ప్రభుత్వ ఖాతాకు జమ చేయలేదని నిర్ధారించడం జరిగింది. గురువారం ఉదయం నుండి ఆ వ్యక్తి 25 ,350 రూపాయలను ఇసుక వినియోగదారుల నుండి తన యొక్క వ్యక్తిగత ఖాతాకు ఫోన్ పే ద్వారా పొందడం జరిగింది. కానీ తిరిగి ప్రభుత్వ ఖాతాకు చెల్లించే క్రమంలో 21, 750 రూపాయల మాత్రమే చెల్లించాడు. మరియు జగ్గయ్యపేటకు చెందిన పవన్ అనే వ్యక్తి నుండి 15 ,000 రూపాయలు తన వ్యక్తిగత ఖాతాకు పొందడమే కాకుండా అతనికి నిన్న ఒక్క రోజునే 50 టన్నుల ఇసుకను మంజూరు చేసే విధంగా ఇతను ట్రాన్సాక్షన్ చేయటం జరిగింది. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఒక వ్యక్తికి రోజుకి 20 టన్నుల కు మాత్రమే మంజూరు చేయవలసి ఉంటుంది. కానీ ఇతను 50 టన్నుల ఇసుకను పవన్ అనే వ్యక్తికి మంజూరు చేయటానికి ప్రయత్నించాడు. ఈ నేపథ్యంలోనే ఇతనితో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులు తమ యొక్క ఒక్కొక్క ట్రాక్టర్లను 5టన్నుల చొప్పున ఇసుకను తమ ట్రాక్టర్లలో లోడ్ చేయించుకుని స్టాక్ యాడ్ నందు ఎగ్జిట్ పాయింట్ వద్దకు రావడం జరిగింది . ఈ విషయాన్ని గుర్తించిన ఎస్బీ సిబ్బంది సరైన పత్రాలు మరియు నగదు రసీదును లేకుండా ట్రాక్టర్లో ఇసుకను లోడ్ చేయించుకోవటం మరియు ఎగ్జిట్ పాయింట్ వరకు రావడం చట్ట ప్రకారం నేరంగా గుర్తించి సదరు రెండు ట్రాక్టర్ల డ్రైవర్లను అదుపులో తీసుకొని, రెండు ట్రాక్టర్లను అందులో ఉన్న పది టన్నుల ఇసుకను స్వాధీనం చేసుకోవడంతోపాటు ఇసుక స్టాక్ పాయింట్ లో అనధికారికంగా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ట్రాన్సాక్షన్స్ చేస్తున్న షేక్ సైదా అనే ప్రైవేటు వ్యక్తిని అదుపులోకి తీసుకోవడంతో పాటు అతనికి సంబంధించిన వివో స్మార్ట్ ఫోన్ స్వాధీనం చేసుకోవటం జరిగింది. అదుపులోకి తీసుకున్న ముగ్గురు వ్యక్తులను మరియు రెండు ట్రాక్టర్లను అందులో రవాణా చేస్తున్న తదితరులు ఇసుక ,స్మార్ట్ ఫోన్ ను తదుపరి చర్యలు నిమిత్తం చిల్లకల్లు పోలీస్ స్టేషను కు పంపడం జరిగింది.

# డ్రైనేజ్ పై రెస్టారెంట్ అక్రమ నిర్మాణం స్పందించిన కమిషనర్

❒ అక్రమ రెస్టారెంట్ నిర్మాణానికి ఇప్పటివరకు దరఖాస్తు రాలేదు ❒ కమిషనర్ శేషాంజన్ స్వామి



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 26 :(వార్తా ప్రభ (ప్రతినిధి)** కొత్తగూడెం మున్సిపాలిటీ 27వ వార్డులో అక్రమంగా డ్రైనేజ్ పై రెస్టారెంట్ నిర్మాణం గత నెల రోజులుగా చురుకుగా పనులు జరుగుతున్నాయి. గత కొన్ని రోజులుగా పత్రికలలో ప్రచురిస్తున్నప్పటికీ అధికారులు ఏటువంటి చర్యలు తీసుకోకపోవడం పై ఆంతర్యం ఏమిటి దీనిపై శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామిని డ్రైనేజ్ పై అక్రమంగా నిర్మిస్తున్న రెస్టారెంట్ పై చర్యల కొరకు (వార్తా ప్రభ) పత్రిక విలేఖరి వివరణ కోరగా ఆ ఏరియాలోని నిర్మాణాలకు రెస్టారెంట్లకు కానీ అనుమతులు ఇవ్వలేదని వారు ఇప్పటివరకు దరఖాస్తు కూడా చేసుకున్న దాఖలాలు లేవని టిపిఓ బదిలీపై వెళ్లినారని నూతనంగా టిపిఓ వచ్చిన తర్వాత మురుగు కాలువ పై అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాన్ని కచ్చితంగా తొలగిస్తామని వాటికి ఎటువంటి అనుమతులు లేవని వారన్నారు. అనుమతులు లేకుండా ఎటువంటి నిర్మాణాలు చేయవద్దని మున్సిపాలిటీలో అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేసుకోవాలని అనుమతులు లేకుండా నిర్మాణాలు జరిగిన ఉపేక్షించేది లేదని ప్రతి ఒక్కరు మున్సిపాలిటీ అధికారులకు సహకరించాలని కమిషనర్ కోరినారు. గత కొన్ని రోజులుగా డ్రైనేజ్ పై రెస్టారెంట్ నిర్మాణాన్ని నిర్మిస్తున్నారు. పోస్ట్ ఆఫీస్ నుండి హెడ్ ఆఫీస్ వెళ్లే రోడ్డు ఇరువైపులా నేషనల్ హైవే రోడ్డు నిర్మాణ పనులు నత్త నడకన సాగుతున్నాయని స్థానిక ప్రజలు అంటున్నారు ఆ పనులు త్వర త్వరగా పూర్తిచేస్తే కానీ ఈ డ్రైనేజీల మీద నిర్మాణాలు ఆగే పరిస్థితి ఉంటుంది అని పలువురు కోరుకుంటున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటానికి డ్రైనేజీల పైన కూడా రెస్టారెంట్లు నిర్మిస్తున్నారని ప్రజల ఆరోగ్యాలు వారికి అవసరం లేదని డబ్బు వారి లక్ష్యం అని మురుగు కాలువలపై ఇటువంటి రెస్టారెంట్లను నిర్మించద్దని వెంటనే ఇటువంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుతున్నారు. ఎవరు ఏమి చేయలేరు అన్న ధీమాతో అక్రమ పద్ధతిలో రెస్టారెంట్ ని నిర్మిస్తున్నారని మరి వీటికి ఎటువంటి అనుమతులు లేవని రావని పలువురు చెబుతున్నారు. ఇటువంటి అక్రమ రెస్టారెంట్లకు అనుమతులు ఉంటాయా ఇది సజావుగానే కొనసాగుతుందా ఒకవేళ అనుమతులు లేకుండానే రెస్టారెంట్లు ప్రారంభిస్తారా మరి వేసి చూడాల్సిందే.



# మాదక ద్రవ్యాలతో యువత జీవితం నాశనం

❒ వెస్ట్ జోన్ ఏ సి పి మురళీ కృష్ణా రెడ్డి



**విజయవాడ పశ్చిమ జూలై 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు దగ్గరైతే జీవితం నాశనమవుతుందని విజయవాడ వెస్ట్ డివిజన్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ పీ మురళీకృష్ణారెడ్డి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో మాధకద్రవ్యాల నివారణ, సైబర్‌క్రైమ్ అంశాలపై అవగాహనా సదస్సును ఆ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హజరైన మురళీకృష్ణరెడ్డి మాట్లాడుతూ మానవ జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైనదన్నారు. ఈ దశలోమత్తుకు అలవాటు పడితే ఆ జీవితం చెడుబాట పడుతుందన్నారు. మత్తు కలిగించే ఏ పద్దార్థాన్ని కూడా రుచి చూడాలని భావించవద్దని, ఒకసారి దానికి అలవాటు పడితే జీవితాంతం దానిని వదలలేని పరిస్థితులు ఏర్పడతాయన్నారు. యువత విద్యాభ్యాసాన్ని పూర్తి చేసి జీవితంలో స్థిరపడేందుకు అవసరమైన ఉపాధిని పొందాలన్నారు. ఆ దిశగా తమ ప్రయాణం కొనసాగాలన్నారు. మత్తుకు బానిసలైతే కేవలం ఆ వ్యక్తికే కాకుండా యావత్ సమాజానికి తీవ్రమైన నష్టం కలుగుతుందన్నారు. మాదకద్రవ్యాలను స్వీకరించటమే కాకుండా వాటిని కలిగి ఉన్నా తీవ్రమైన శిక్షలను వేయాలని చట్టం చెబుతుందన్నారు. సిటీ సైబర్‌క్రైమ్ సీఐ పీ శ్రీను మాట్లాడుతూ ఇటీవల సైబర్‌క్రైమ్‌కు సంబంధించిన నేరాలు అధికమవుతున్నాయన్నారు. సాంకేతిక అంశాలపై అవగాహన ఉన్నప్పటికీ అత్యాశ లేదా నిర్లక్ష్యం వలన ఆన్‌లైన్ మోసాలకు గురవుతున్నారన్నారు. కొంతమంది వ్యక్తులు ఆన్‌లైన్‌లో మోసాలు చేయటానికి విశ్వప్రయత్నాలు చేస్తుంటారని, అనేక వ్యామోహాలను కలిగిస్తుంటారని వివరించారు. వాటిపై అవగాహనతో ఉండాలన్నారు. ప్రధానంగా ఫోన్ ద్వారా జరిగే నేరాలపై అవగాహన కల్పించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక యువత ఉన్న దేశం భారతదేశమని చెప్పారు. యువత ఏమాత్రం తప్పటడుగులు వేసి మత్తుకు అలవాటు పడితే దేశాభ్యున్నతి సైతం కుంటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట సీఐ టీ గణేష్, సైబర్‌క్రైమ్ ఎస్ఐ సిహెచ్ఆర్కే మూర్తి, కొత్తపేట ఎస్ఐ నరేంద్ర తదితరులు పాల్గొని ప్రసంగించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ పీవోలు డీ పవన్‌కుమార్, ఎన్ సాంబశివరావు, కల్మాబేగం తదితరులు పాల్గొన్నారు.

# నీటి నిల్వలను ఖాళీ చేద్దాం! ప్రతి శుక్రవారం “డ్రై డే” పాటిద్దాం!!

మలేరియా, డెంగ్యూ వ్యాధులను నివారిద్దాం...

అవగాహన సదస్సులో పాల్గొన -మేయర్ శాంతి కోటేష్ గౌడ్




**జవహర్ నగర్,జూలై,26:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ గబ్బిలాల పేట లోని పలు కాలనీలలో పరిసరాలను క్లీన్ చేసి, నీటి నిల్వలను ఖాళీ చేయాలని మున్సిపల్ అధికారులతో కలిసి మేయర్ శాంతి కోటేష్ గౌడ్, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిర్ కూలర్లు, డ్రమ్ములు, నీటి తొట్లు, టైర్లు, తాగి పారవేసిన కొబ్బరి బొండాలను ముక్కలుగా చేసి పాత టైర్లు, డబ్బాలు, వాటర్ ట్యాంకులలో నీరు నిల్వ ఉండకుండా ప్రతి శుక్రవారం మార్చాలని మన చుట్టుపక్కల ఉన్న పరిసరాలను చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తాచెదారం ను మున్సిపల్ చెత్త బండిలో వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ విషయంలో పారిశుద్ధ్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించి రోడ్లపై మురుగునీటి నిల్వలను ఉండకుండా చూడాలని వర్షాకాల సీజన్ కాబట్టి దోమలు ఉండకుండా ఎప్పటికప్పుడు మందులు పిచికారి చేస్తూ మలేరియా డెంగ్యూ వ్యాధుల బారిన ప్రజలు పడకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ హరిత, ఆశా వర్కర్లు సువర్ణ, మున్సిపల్ సిబ్బంది, 18వ డివిజన్ నాయకులు, అధ్యక్షులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గౌతమ్ విద్యార్థుల ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ ర్యాలీ




**విజయవాడ పశ్చిమ జూలై 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కార్గిల్ యుద్ధంలో అమరులైన సైనికులను స్మరించుకునేందుకు నిర్దేశించిన కార్యక్రమమే లికార్గిల్ విజయ్ దివస్‌లిఅని శ్రీ గౌతమ్ స్కూల్ డైరెక్టర్ నల్లన సూర్యారావు అన్నారు.శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్ యొక్క ప్రాముఖ్యతను ప్రస్తుత యువతరానికి తెలియజేయాలనే సదుద్దేశంతో శ్రీ గౌతమ్ విద్యాసంస్థల అధినేత సూర్యారావు ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. స్కూల్ టెన్త్ క్లాస్ క్యాంపస్ నుండి చిట్టి నగర్ మీదుగా , చిట్టినగర్ క్యాంపస్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ పాల్గొని ర్యాలీ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో అమరులైన వీర జవాన్లను స్మరించుకుంటూ విద్యార్థినీ విద్యార్థులతో దేశవ్యాప్తంగా కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపార. అందులో భాగంగా శ్రీ గౌతమ్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు కార్గిల్ విజయ్ దివస్ ర్యాలీ చేయడం స్వాగతించదగ్గ విషయం అన్నారు. ఆనాడు పాకిస్తాన్ దొంగ దెబ్బ తీసి భారతదేశంలో ఉన్నటువంటి కాశ్మీర్లోని చియాచిన్ చేజిక్కించుకోవాలని కుతంత్రాలను పన్నిన నేపథ్యంలో భారత సైనికులు 60 రోజులు పాటు పోరాడి దాదాపు 562 మంది బలిదానం చేసి, దేశ సరిహద్దులను కాపాడినటువంటి చరిత్రను భావి భారత పౌరులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్కూల్ డైరెక్టర్ సూర్యారావు మాట్లాడుతూ ఆ నాటి ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్పేయి తీసుకున్నటువంటి సాహస నిర్ణయం వల్ల మన దేశం చియాచిన్ భాగాన్ని కాపాడుకున్నామని తెలిపారు. పోరాడి బలిదానమైన అనేక అనేకమంది సైనికుల స్ఫూర్తిని భావితరాలకు తెలియజేసి మరింత దేశభక్తిని పెంపొందించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఓ బి సి నాయకులు బలివాడ శివకుమార్ పట్నాయక్, భోగవల్లి శ్రీధర్,బిజెపి జిల్లా కోశాధికారి అవ్వారు బుల్లబ్బాయి, శ్రీ గౌతమ్ స్కూల్ విద్యార్దులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మత్స్యకారులు అందరు తరపున సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు.

టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ❒ అంగ్రాజు శ్రీనివాసరావు.



**కలిదిండి జులై 26 (వార్తా ప్రభ)** మత్స్యకారులకు ఉరితాడు లాగా మారిన జీవో నెంబర్ 217 రద్దు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడానికి స్వాగతిస్తున్నామని రాష్ట్ర మత్స్యకార నాయకుడు టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంగ్రాజు శ్రీనివాసరావు ఆనందం వ్యక్తం చేశారు కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ గత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మత్స్యకారుల ఉనికికి ఉపాధికి విఘాతం కలిగించే విధముగా జీవో నెంబర్ 217 పెట్టి మత్స్యకారుల పొట్ట కొట్టి ఇబ్బంది పెట్టిందని తెలిపారు ఈ జీవో రద్దు చేయాలని గత ప్రభుత్వం మీద తెలుగుదేశం జనసేన పార్టీలు అనేక పోరాటాలు చేసినప్పటికీ ప్రభుత్వము జీవో రద్దును ఉపసంహరించలేదని అన్నారు ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జీవోను రద్దు చేస్తామని మత్స్యకారులకు భరోసా ఇచ్చారని ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో మత్స్యశాఖ మంత్రివర్యులు అచ్చెం నాయుడు అసెంబ్లీలో జీవో నెంబర్ 217 రద్దు చేస్తామని ప్రకటించడం మత్స్యకారులందరూ సంతోషపడుతున్నారని తెలిపారు అలాగే జీవోని రద్దు చేస్తామన్న హామీని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కొల్లు రవీంద్ర కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మత్స్యకార సంఘ నాయకులు మోక రాంబాబు,కోపనాతి విష్ణు, పొన్నాల తాతారావు,అంగ్రాజు బంగారయ్య,కోపనాతి లక్ష్మీనారాయణ,తిరుమల శెట్టి నాగరాజు,కొక్కిలిగడ్డ భాస్కరరావు, తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు, పొన్నాల కొండలరావు,తిరుమల శెట్టి నరసింహ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# బోడె ప్రసాద్ తో పాటుగా 12 మంది టీడీపీ నాయకులపై పెట్టిన అక్రమ కేసు కొట్టివేత



**గన్నవరం,జూలై 26 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ నాయకులపై నమోదు చేసిన అక్రమ కేసును కోర్టు కొట్టివేసింది. ఆ వివరాల్లోకి వెళ్తే.. గత సంవత్సరం ఫిబ్రవరి 20న కృష్ణా జిల్లా, గన్నవరంలోని టీడీపీ కార్యాలయంపై అప్పటి సీఎం జగన్ రెడ్డి ఆదేశానుసారం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, అనుచరులు దాడికి పాల్పడ్డారు. టీడీపీ కార్యాలయ ఆవరణలో ఉన్న కారుకు నిప్పంటించడంతో పాటుగా విచక్షణరహితంగా పలు కార్లను, కార్యాలయంలోని సామగ్రిని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా అప్పటి పెనమలూరు మాజీ ఎమ్మెల్యే, జిల్లా ప్రధాన కార్యదర్శి, బోడె ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకుని వైసీపీ మూకలు చేసిన దాడులను విలేఖరుల సమావేశం ద్వారా జగన్ రెడ్డి అరాచకాలను, వంశీ అనుచరుల దాడులను ఖండించారు. దీనిపై బోడె ప్రసాద్ తో పాటుగా టీడీపీ నాయకులు గరిమెళ్ళ నరేంద్ర చౌదరి, పుట్టా సురేష్, పొట్లూరి వెంకట సుధీర్, పెందుర్తి శ్రీకాంత్, కంచర్ల సూర్యప్రకాష్, యార్లగడ్డ మోహన్ కృష్ణా, అట్లూరి శ్రీనివాస్, కొలుసు వరప్రసాద్, మేకల కోటేశ్వరరావు, పిడికిటి సతీష్ బాబు, కుందేటి రఘుబాబులపై గన్నవరం పోలీస్ స్టేషన్లో పోలీసులు అక్రమ కేసును నమోదు చేశారు. అనంతరం 12మందిపై గౌరవ గన్నవరం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో చార్జిషీటు దాఖలు చేయగా, సాక్షులను కోర్టు విచారించింది. నేరం రుజువుకాకపోవడంతో న్యాయమూర్తి సిహెచ్ శ్రీనివాస్ బాబు కేసును కొట్టివేస్తూ శుక్రవారం తీర్పునిచ్చారు. ఈ కేసులో టీడీపీ కేంద్ర కార్యాలయం ఆదేశానుసారం తమ వాదనలను బలంగా వినిపించిన టీడీపీ లీగల్ సెల్ న్యాయవాదులు సుంకర వెంకట సురేష్, శొంఠి వీరబాబులకు టీడీపీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# టిడిపి నేత వైకుంఠపురం వరకు సైకిల్ యాత్ర..!



**కోడూరు,జూలై 26 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం విజయం సాధించిన సందర్భంగా కోడూ రు గ్రామానికి చెందిన టిడిపి నేత ధూళి పూడి మునేశ్వరరావు వైకుంఠపురం కు సైకిల్ పై బయలుదేరి వెళ్లారు. శుక్రవారం కోడూరు మండల కూటమి నేతల ఆధ్వర్యంలో కోడూరు గంగానమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పరచాలని,నారాలోకేష్ ,మండలి బుద్ధ ప్రసాద్, గెలవాలని గతంలో వైకుంఠపురంలో మొక్కుకున్నట్లు, ఆ మొక్కును నేడు తీర్చేందుకు వెళ్తున్నట్టు తెలిపారు. ముందుగా మంగళగిరి టిడిపి కార్యాలయానికి వెళ్లి అక్కడ నుంచి వైకుంటపురం వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లి మొక్కు తీర్చుకుంటున్నట్లు మునేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల ఎన్డీఏ నేతలు పాల్గొన్నారు.

# జగజ్జననికి ఆషాడసారే అందించిన వాసవి మాత ముద్దు బిడ్డలు





**విస్సన్నపేట,జూలై 26 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ద్వారకా నగర్ లో వేంచేసి ఉన్న ముగ్గురమ్మల మూలపుటమ్మ కడు పెద్దమ్మ కనకదుర్గమ్మ అమ్మవారికి వాసవి మాత ముద్దుబిడ్డలు ఆషాడ సారే అందించారు. నల బీమాపాకానికి పోటీగా మహిళలందరూ న భూతో న భవిష్యతి అన్న చందంగా విస్సన్నపేట మండల చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో కన్నుల పండుగగా పట్టు వస్త్రాలు రంగురంగుల గాజులు రకరకాల పిండి వంటలు స్వీట్స్ హాట్స్ పండ్లు ఫలాలు వేదమంత్రాలు సాక్షిగా చూసేవారికి చూడముచ్చటగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందుకున్నారు .ఈ కార్యక్రమంలో వందలాదిమంది ఆర్యవైశ్య ఆడపడుచులు పాల్గొని ఆషాడసారే అందించారు.

# ఏకత్వ పాఠశాలలో కార్గిల్ విజయ్ దివస్



**వీరులపాడు,జూలై 26 (వార్తాప్రభ) :** వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలో గల ఏకత్వ పాఠశాల లో శుక్రవారం ఉదయం కార్గిల్ విజయ్ దివస్ ను నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ ఎన్ సూర్యవతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సూర్యవతి మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో పోరాడిన సైనికుల గౌరవార్థం ప్రతి సంవత్సరం జూలై 26న కార్గిల్ విజయ్ దివస్ జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ఫౌండర్ డైరెక్టర్ మనోజ్ అమరానేని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ ఈ కార్గిల్ దివస్ రోజును భారతదేశం అంతటా, జాతీయ రాజధాని న్యూఢిల్లీలో జరుపుకుంటారని, ఈ రోజుకి గొప్ప ప్రాముఖ్యత ఉందని భారత సాయుధ బలగాల ధైర్యసాహసాలు,, అచంచలమైన అంకితభావాన్ని స్మరించుకునేందుకు పౌరులందరికీ ఇది ఒక అవకాశం అని అన్నారు. ఇక్కడ భారత ప్రధాని ప్రతి సంవత్సరం ఇండియా గేట్ వద్ద అమర్ జవాన్ జ్యోతి వద్ద సైనికులకు నివాళులర్పిస్తారని అన్నారు. భారత సాయుధ దళాల విరాళాలను స్మరించుకునేందుకు దేశవ్యాప్తంగా కూడా కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలు ప్రదర్శించి భారత సైనికులకు అంకితం చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కో ఫౌండర్స్ అమరనేని సింధూ, శాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు రైతన్నల శ్రేయస్సు కోసం సొంత నిధులు సుమారు కోటి రూపాయిలు వెచ్చించి పోలవరం కుడి కాలువ పై ఏర్పాటు చేసిన మోటర్లను గన్నవరం మండలం, కొత్తగూడెం గ్రామం వద్ద ప్రారంభించిన కార్యక్రమంలో స్థానిక రైతులు మరియు ముఖ్య నాయకులతో కలసి పాల్గొన్న కృష్ణాజిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు మండవ అన్వేష్

-గన్నవరం,జూలై 26 (వార్తాప్రభ) :

# “మాస్టర్ ఆఫ్ డవలప్ మెంట్ ఎక్సలెన్స్ అవార్డు-2024”ను సొంతం చేసుకున్న అన్వితా గ్రూప్

- శృతి హాసన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న అన్వితా ఎండి అచ్యుతరావు బొప్పన
- రియాల్టీ దిగ్గజ ప్రముఖుల సమక్షంలో అవుట్ లుక్ బిజినెస్ స్పాట్ లైట్ రియాల్టీ అవార్డుల పంపిణీ





**హైదరాబాద్,జూలై 26 (వార్తాప్రభ) :** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తో పాటు డల్లాస్, దుబాయ్ లలో నిర్మాణ రంగంలో గణనీయమైన విజయాలు నమోదు చేస్తున్న అన్వితా గ్రూప్ మరో అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. అవుట్ లుక్ బిజినెస్ స్పాట్ లైట్ రియాల్టీ అవార్డుల కార్యక్రమంలో మాస్టర్ ఆఫ్ డవలప్ మెంట్ ఎక్సలెన్స్ అవార్డు 2024ను సొంతం చేసుకుంది. హైదరాబాద్ హోటల్ తాజ్ కృష్ణ వేదికగా శుక్రవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ సినీ కథానాయిక శృతి హాసన్ చేతుల మీదుగా అన్వితా గ్రూపు ఎండి అచ్యుత రావు బొప్పన ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ ఇండస్ట్రీలో నూతన అవిష్కరణల స్వీకరణ అనే అంశంపై జరిగిన చర్చలో అచ్యుతరావు బొప్పన మాట్లాడుతూ నూతనత్వాన్ని స్వాగతిస్తూ అంతర్జాతీయ పోకడలకు అనుగుణంగా మార్పుకు సిద్ధం కావాలన్నారు. వినియోగదారుని ఆసక్తికి అనుగుణంగా భవన నిర్మాణాలు సాగినప్పుడు మంచి ఫలితాలు ఉంటాయన్నారు. అన్వితా గ్రూపు రానున్న కాలంలో కోటి చదరపు అడుగుల విస్తీర్ణాన్ని వినియోగదారులకు అందుబాటులోకి తీసుకు రానుందని వివరించారు. చర్చలో హానర్ హోమ్స్ డైరెక్టర్ స్వప్న కుమార్, నీమ్స్ బోరో గ్రూపు ఎండి కృష్ణ భగవాన్ పాల్గొన్నారు. అవుట్ లుక్ బిజినెస్ ఎడిటర్ సుచేతనా రాయ్ కీలకోపన్యాసం చేయగా, అన్వితా గ్రూపు డైరెక్టర్లు సరిత కాకర్ల, అనూప్ బొప్పన, అన్విత బొప్పన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎఫ్ ఆర్ టిసిలో యుడిసి అదృశ్యానికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి

- ఇంద్రపాలెం గ్రామస్తుల ఆందోళన
- జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు వినతి



**కాకినాడ రూరల్,జూలై 26 (వార్తాప్రభ) :** ఎఫ్ ఆర్ టిసిలో యుడిసిగా విధులు నిర్వహిస్తున్న కాంద్రేగుల రాధాకృష్ణ అదృశ్యానికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, రాధాకృష్ణ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ముందుగా ఇంద్రపాలెం ముసలమ్మ తల్లి గుడి సెంటర్ నుండి ప్రదర్శన గా జిల్లా కలెక్టర్ కార్యాలయం, తదుపరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాల వద్ద ఆందోళన నిర్వహించారు. నల్ల రిబ్బన్ లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ , డిఎంఅండ్ హెచ్.ఓ. నరసింహ నాయక్, ఈ సంఘటనపై విచారణ అధికారిగా నియమింపబడిన డి ఆర్ డి ఎ పిడి రమ్యమణి లకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాధాకృష్ణ అదృశ్యానికి కారకులైన వేధింపులకు గురిచేసిన అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.. రాధాకృష్ణ కుటుంబ సభ్యులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని జిల్లా అధికారులను కోరారు.. తమకు తెలిసినంతవరకు రాధాకృష్ణ నిజాయితీగా సేవలు అందించారని తెలిపారు. రాధాకృష్ణ కుటుంబానికి న్యాయం జరగకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ గాలింపు చర్యలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని, కుటుంబ సభ్యులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, మన ఊరు మన బాధ్యత స్వచ్ఛంద సంస్థ సభ్యులు, అఖిలపక్ష పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రంగన్నగూడెంలో డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహణ





**హనుమాన్ జంక్షన్,జూలై 26 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెం కమ్యూనిటీ హాల్ లో ఈరోజు ఉదయం చిన్నఆవుటపల్లి డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ సూపర్ స్పెషాలిటీ వారిచే బి.పి, షుగర్, కీళ్ళవ్యాధులు, కంటి వ్యాధులకు సంబంధించి ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మంది గ్రామస్తులకు అవసరమైన రక్తపోటు, షుగర్ వ్యాధులు, కంటి మరియు కీళ్ళ వ్యాధులకు, గుండె వ్యాధులకు సంబంధించి 'ఈ.సీ.జీ' పరీక్షలు నిర్వహించి అవసరమైన పేషెంట్లకు పిన్నమనేని సిద్ధార్థ వైద్యశాలకు తదుపరి పరీక్షల కోసం సిఫారసు చేశారు. ఈ శిబిరంలో రంగన్నగూడెం గ్రామ సర్పంచి కసుకుర్తి రంగామణి, గ్రామ ప్రముఖులు సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణరావు, గ్రామ ఎంపీటీసీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొని వారి చేతుల మీదుగా పేషెంట్స్ కు ఉచితంగా హాస్పటల్ వారు ఇచ్చిన మందులను అందజేసి శిబిరం నిర్వహణ ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాల సేవలు పేదవర్గాలకు చాలా ఉపయోగకరమని అన్నారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్ కు సంబంధించి డాక్టర్ ఎం.ఏ.సమీరా, డాక్టర్ ఎస్.కార్తీక్, కీళ్ళ వ్యాధులకు సంబంధించి డాక్టర్ అభిషేక్, డాక్టర్ నిఖిల్, కంటి వ్యాధులు సంబంధించి డాక్టర్ సుభాషిణి, డాక్టర్ గీత తదితరులు వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు.

# కోర్సు ఏదైనా సర్వం సిద్ధం

- కె.వి.ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధినేత కె. వెంకటేశ్వరరావు




**విస్సన్నపేట,జూలై 26 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో నిరుపేద విద్యార్థుల ఆశాజ్యోతి కె.వి.ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధినేత కే వెంకటేశ్వరరావు ఎందరో నిరుద్యోగ యువత జీవితాలలో ఉద్యోగ భద్రత కల్పిస్తూ వేలాది మంది జీవితాలలో ఉద్యోగ జ్యోతులను వెలిగించారు. అత్యాల్పకాలంలో జీవితంలో స్వశక్తితో స్థిరపడేందుకు వీలుగా పారామెడికల్ కోర్సులు డి ఎం ఎల్ టి, ఎం పి హెచ్ ఎ (మెయిల్), అనస్తియా, ఆప్తాల్మిక్, డయాలసిస్ రేడియో గ్రాఫిక్,ఒకేషనల్ కోర్సులైన వెటర్నరీ, అగ్రికల్చర్, ఎంపీహెచ్డబ్ల్యూ, నర్సింగ్, ఫిషరీస్, ఎం ఎల్ టి, ఐ టి ఐ, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా చదువుకోవాలనుకునే గృహిణిలకు వ్యాపారవేత్తలకు భవన నిర్మాణ రంగాలలో పనిచేసే వారికి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా ఓపెన్ టెన్త్, ఇంటర్, డిగ్రీ ,పీజీ నేడు ఆంధ్ర నాగార్జున మరియు శ్రీ వెంకటేశ్వర తదితర యూనివర్సిటీలకు సంబంధించిన కోర్సులను తీసుకువచ్చినట్టుగా కె.వి.ఆర్ తెలియజేశారు. డిగ్రీ ఫెయిల్ అయిన వారికి కూడా సంవత్సరంలో పాస్ అయ్యే విధంగా ఇష్టంగా చదువుకునేందుకు మంచి మార్కులు సాధించేందుకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. 2009వ సంవత్సరం నుండి నేటి వరకు డీఎస్సీ సచివాలయం ఉద్యోగాలు సాధించిన వారు ఎక్కువగా ఉన్నారన్నారు. సచివాలయ పరీక్షలలో 65 మంది పోస్టులు సాధించారని కృష్ణాజిల్లాలో ఏఎన్ఎం, కేటగిరి 1,కేటగిరి టు, అగ్రికల్చర్ తదితర పోస్టులకు సంబంధించి మంచి ఒకటి రెండు నాలుగు స్థాయి ర్యాంకులు జిల్లాస్థాయిలో సాధించామని చెప్పారు . విస్సన్నపేట మండలం విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు సాధించడానికి శ్రీ సిద్ధార్థ, వికాస్ విద్యాసంస్థలలో విద్యను ఆర్జించిన వారికి వైకుంఠపాళీ లో నిచ్చెన అనే సంస్థ మాది అని పరమపద సోపానాలుగా జీవితంలో సెటిల్ అయ్యేందుకు మా కె.వి.ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారధి వలె ఉన్నది అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. ఎప్పటికప్పుడు యువత ఆలోచనలకు అనుగుణంగా కొత్త కొత్త కోర్సులు తీసుకొచ్చేందుకు నిరంతరం ఒక వింగ్ చర్చ్ చేస్తూ ఉంటుందన్నారు. మన విస్సన్నపేట మండల ప్రాంతం ఎడ్యుకేషన్ హబ్ గా పురోగతి సాధించేందుకు కార్పొరేట్ స్థాయి విద్యను కోచింగ్ ను అందించేందుకు సంబంధిత మెటీరియల్ ను అందించేందుకు నిరంతర కృషి చేస్తున్నామన్నారు. విస్సన్నపేట తో పాటు వియ్యం బంజర్ విజయవాడ మైలవరం తిరువూరు ప్రాంతాల్లో కూడా తమ శాఖ సేవలు విస్తరించాయని చెప్పారు.

# శాకంబరీ దేవిగా దర్శనమిచ్చిన శ్రీ వాసవి మాత



**పెడన,జూలై 26 (వార్తాప్రభ) :** పట్టణ ఆర్యవైశ్య సంఘం శ్రీ వాసవి మహిళా మండలి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రమునందు ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని 2 వందల కేజీల అన్ని రకముల కూరగాయల అలంకారముతో శాకంబరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి క్షేత్రం ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు శ్రీ వాసవి మాతకు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి వారు వివిధ రకముల కూరగాయలతో శ్రీ వాసవి మాత కు ఏర్పాటుచేసిన శాకంబరీ అలంకరణ పలువురి భక్తులను ఎంతగానో ఆకర్షించినది.శాకంబరీ దేవిగా దర్శనమిచ్చిన శ్రీ వాసవి మాతను అధిక సంఖ్యలో విచ్చేసి దర్శించుకున్న భక్తులకు పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు తీర్థ ప్రసాదములు అందజేశారు.ఈ సందర్భంగా పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి వారు లలిత పారాయణ చదివారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొల్లిపర నరసింహారావు ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా కార్యదర్శి జవాజి నాగు కోశాధికారి తాడేపల్లి కృష్ణ ప్రసాద్ కార్యవర్గ సభ్యులు మాత సాయి జల్లూరి సత్యనారాయణ సభ్యులు గోకవరపు నాగరాజు కొల్లూరి భాస్కర్ చిలకల కేదార్ జల్లూరి వరుణ్, తమ్మన భాను దత్త తమ్మన వెంకట్ దత్త పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ అధ్యక్షురాలు కొమ్మూరి సుధారాణి అధ్యక్షురాలు తమ్మన లక్ష్మీ తయారు కార్యనిర్వాహక అధ్యక్షురాలు కొమ్మూరి విజయ దుర్గ కోశాధికారి పొన్నూరు అపర్ణ కార్యవర్గ సభ్యులు కొల్లూరి పద్మ కృష్ణాజిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షులు చిలకల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# రికార్డులు సరిగా నిర్వహించని అంగన్వాడీ కార్యకర్తలు షోకాస్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశం



**పెడన ,జూలై 26 (వార్తాప్రభ) :** గూడూరు మండలం పటాన్ పేట, రామరాజుపాలెం అంగన్వాడీ కేంద్రాలను శుక్రవారం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రికార్డులు సరిగా నిర్వహించని కారణంగా ఆయా కేంద్రాల అంగన్వాడి కార్యకర్తలకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు.

# ఘనంగా కార్గిల్ విజయ్ దివస్




**కృత్తివెన్ను,జూలై 26 (వార్తాప్రభ) :** ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు 1999 కార్గిల్ యుద్ధం లో దేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన భారత సైనికుల ధైర్య సాహసాలకు ఘనంగా నివాళులు అర్పించారు .పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయుడు కొప్పినీడి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ 1999 కార్గిల్ యుద్ధం లో పాకిస్థాన్ పై సాధించిన విజయానికిగుర్తుగా జులై 26 న విజయ్ దివస్ గా దేశం యావత్తూ అమర వీరులకు జోహార్లు అర్పిస్తూ,వారి త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారని అన్నారు.అలాగే విద్యార్థులందరూ దేశభక్తి కలిగి ఉండాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్, జె రాజ్యలక్ష్మి,యేసు బాబు, జి రాజ్య లక్ష్మి , విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**జి.కొండూరు,జూలై 26 (వార్తాప్రభ) :** నెలవారి మరమ్మత్తుల నిర్వహణలో భాగంగా మండలంలోని జి.కొండూరు, కుంటముక్కల విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో నేడు అనగా శనివారం కరెంటు నిలిపి వేయడం జరుగుతుందని మండల విద్యుత్ శాఖ ఏఈ రామ మోహనరావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంట వరకు కరెంట్ ఉండదని ఆయన తెలియజేశారు.రెండు విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలోని గ్రామాల ప్రజలు సహకరించవలసిందిగా కోరారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడు నెలల ఉచిత కోర్సు

- దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ జూలై 31

**మైలవరం,జూలై 26 (వార్తాప్రభ) :** స్థానిక డా.లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిరుద్యోగ యువతకు మూడు నెలల పాటు ఉచిత కోర్సు ఇవ్వనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఇల్ల రవి శుక్రవారం ప్రకటనలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (APSSDC) నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తోందని వెల్లడించారు.మైలవరం పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కళాశాల నందు టెన్త్, 10o2, డిగ్రీ ఆపైన అర్హత కలిగిన అభ్యర్థులకు ప్రత్యేకంగా మూడు నెలల పాటు డొమెస్టిక్ బయోమెట్రిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ (DOMESTIC BIOMETRIC DATA ENTRY OPERATOR) కోర్సు లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.ఉచిత శిక్షణ కొరకు ఈ నెల అనగా జూలై 31వ తేదీ లోపు అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.ఈ కోర్సుకు ఎంపికైన విద్యార్థులకు డేటా ఎంట్రీ కోర్సులలో ప్రత్యేక శిక్షణ సౌకర్యం కల్పిస్తామని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ తెలియజేశారు.శిక్షణ అనంతరం ప్రముఖ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.ఆసక్తి, అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు. కోర్సు పూర్తిచేసిన అభ్యర్థులకు ధృవపత్రాలను అందజేస్తామన్నారు.అభ్యర్థులు పదో తరగతి మార్కుల జాబితా, ఆధార్ కార్డు, ఇమెయిల్ ఐడి, మొబైల్ నెంబర్ డాక్టర్ లకిరెడ్డి హనిమి రెడ్డి డిగ్రీ కళాశాల మైలవరం నందు కళాశాల పని వేళలలో సంప్రదించాలన్నారు.పూర్తి వివరాలకు 8247766718 నెంబర్ ను సంప్రదించాలన్నారు.

# పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించండి-డి ఎల్ పి వో

● కవులూరులో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం లో పాల్గొన్న బి.హెచ్.ఎస్.ఎస్.ఎన్ మూర్తి





**జి.కొండూరు,జూలై 26 (వార్తాప్రభ) :** పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని డివిజనల్ పంచాయతీ రాజ్ (DLPO) బి.హెచ్.ఎస్.ఎస్.ఎన్ మూర్తి గ్రామ పంచాయతీ అధికారులకు,గ్రామ సచివాలయ సిబ్బందికి సూచించారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో కార్యక్రమం లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలంలోని కవులూరు గ్రామంలో గ్రామపంచాయతీ, సచివాలయాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన గ్రామ పంచాయతీ కార్యదర్శి ఐ. రామచంద్రరావు,గ్రామ సచివాలయం సిబ్బందితో సమావేశమయ్యారు. గ్రామంలో పారిశుద్ధ్యం, త్రాగునీటి సమస్యలపై చర్చించారు. ప్రస్తుతం సీజన్ లో విధులు ఎలా నిర్వహించాలో పంచాయితీ, సచివాలయం సిబ్బంది కి పలు సూచనలు జారీ చేశారు. పంచాయతీ రికార్డులను పరిశీలించారు. వివిధ రకాల సర్వే రిపోర్ట్స్ పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం సిబ్బందితో కలిసి గ్రామంలో పర్యటిస్తూ గ్రామస్తులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ లను పరిశీలించారు.వర్షాకాలంలో ఎదురయ్యే సీజనల్ వ్యాధులు గురించి అవి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు, వ్యక్తిగత శుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ముఖ్యంగా నిల్వవున్న ఆహార పదార్థాలు తినకూడ దని సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో సచివాలయం, ఆరోగ్య సిబ్బంది, ఏ ఎన్ ఎం, ఆశా కార్యకర్తలు తదితరు లు పాల్గొన్నారు.

# రాయన్ సినిమా చూశాక థియేటర్ నుండి పరుగులు తీసిన ధనుష్..



వార్తాప్రభ సినిమా..

చాలా న్యాచురల్ గా నటించే నటుడు ధనుష్ సినిమాలంటే తమిళ ఇండస్ట్రీలోనే కాదు తెలుగు ఇండస్ట్రీలోనూ మంచి క్రేజ్ ఉంటుంది. హీరో ధనుష్ ఏ పాత్రలో నటించిన ఇట్టే ఆ పాత్రలో ఇమిడిపోయి ప్రతి ఒక్కరికి మనసుకు దగ్గరగా అనిపిస్తాడు. ధనుష్ చేసిన సినిమాలు, అతను సెలెక్ట్ చేసుకునే కథలు కూడా అంతే ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటాయి. ధనుష్ సినిమా రాయన్ థియేటర్ లలో సందడి తాజాగా ధనుష్ నటించిన 'రాయల్ సినిమా ఈరోజే ప్రేక్షకుల ముందుకు వచ్చి థియేటర్లలో ప్రదర్శితం అవుతుంది. ధనుష్ నటించిన 50వ సినిమాగా ఈ సినిమా పైన ధనుష్ అభిమానులలో బోలెడు అంచనాలు ఉన్నాయి. ధనుష్ స్వీయ దర్శకత్వం వహించిన ఈ సినిమా లో ఎస్ జె సూర్య, ప్రకాష్ రాజ్, వరలక్ష్మి శరత్ కుమార్, సెల్వ రాఘవన్ వంటి దిగ్గజనటులు నటించారు. ధనుష్ కు సంతృప్తిని ఇచ్చిన రాయన్ ఈరోజు థియేటర్లలో విడుదలైన ఈ సినిమా పైన ఇప్పటికే మంచి టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా కోసం తీసుకున్న కథ పాతది అయినప్పటికీ ధనుష్ తన నటనతో అందరిని మెప్పించాడని టాక్ వినిపిస్తుంది. ఇదిలా ఉంటే హీరో ధనుష్ స్వీయ దర్శకత్వం వహించిన రాయన్ సినిమా ధనుష్ కు మంచి సంతృప్తిని ఇచ్చిందని అందుకు సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. సినిమా చూసి థియేటర్ నుండి పరుగులు పెట్టిన ధనుష్ ఈరోజు సినిమా విడుదలైన సందర్భంగా ఫ్యాన్స్ మరియు చిత్ర యూనిట్ తో కలిసి ధనుష్ చెన్నైలోని రోహిణి థియేటర్లో సినిమా చూశారు. ఇక తమ అభిమాన హీరో ధనుష్ థియేటర్ కు వస్తున్నాడు అని తెలిసిన ఫ్యాన్స్ అతని కోసం భారీగా థియేటర్ వద్దకు చేరుకున్నారు. సినిమా చూసిన అనంతరం ధనుష్ చాలా సంతోషంగా వేగంగా మెట్లు దిగుతూ కార్ వద్దకు పరుగులు తీశారు. ధనుష్ లో జోష్ .. సినిమా సక్సెస్ కు సంకేతం ఆ తర్వాత కార్ ఎక్కి ఫ్యాన్స్ అందరికీ అభివాదం చేసిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇక ధనుష్ ముఖంలో కనిపించిన సంతోషం సినిమా బాగుందని, సక్సెస్ అవుతుందని చెప్పకనే చెప్తుంది. ధనుష్ లో కనిపించిన కాన్ఫిడెన్స్ కు ఆయన ఉత్సాహం అద్దం పడుతుంది. బ్లాక్ బస్టర్ హిట్ గా రాయన్ ఈ సినిమాలో సందీప్ కిషన్ కూడా కీలక పాత్రలో కనిపించడం, వీరిద్దరి కాంబినేషన్లో వచ్చే సీన్లు సినిమాలో ప్రత్యేకంగా నిలిచాయని చెబుతున్నారు, ఈ సినిమాకు ఏఆర్ రెహామాన్ మ్యూజిక్ డైరెక్షన్ కూడా ఒక అసెట్ లాగా నిలిచిందని, ఈ సినిమా ధనుష్ సినిమాలలో బ్లాక్ బస్టర్ హిట్ గా నిలుస్తుందని ధనుష్ ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు.

# ఖాళీగా ఉండటంతో చీరల షాపులకు వెళుతున్న మహేష్ బాబు



సూపర్ స్టార్ మహేష్ బాబు ఈ ఏడాది సంక్రాంతికి గుంటూరు కారం సినిమాతో ప్రేక్షకులను పలకరించారు. త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రరాజం తీవ్ర విమర్శలను ఎదుర్కొంది. ఇంత దారుణమైన సినిమాను మహేష్ బాబుకు ఇస్తావా? అంటూ అభిమానులు త్రివిక్రమ్ శ్రీనివాస్ పై మండిపడ్డారు. అప్పటినుంచి ఇప్పటివరకు త్రివిక్రమ్ మీడియా ముందుకు రాలేదు. తర్వాత సినిమా అల్లు అర్జున్ తో చేయనుండటంతో దీనికి సంబంధించిన ఏర్పాట్లలో ఉన్నారు. అల్లు అర్జున్ తో అయితే ఒకరకంగా, మహేష్ బాబుతో అయితే మ-రోరకంగా సినిమాలు తీస్తావా? అంటూ నెటిజన్లు ఇప్పటికీ త్రివిక్రమ్ ను ఆడుకుంటున్నారు. మూడు భాగాలుగా రాబోతున్న సినిమా రాజమౌళి దర్శకత్వంలో పాన్ వరల్డ్ మూవీని మహేష్ బాబు చేయ-ంబోతున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. మొత్తం మూడు భాగాలు రాబోతున్న ఈ సినిమాను దుర్గా ఆర్ట్స్ పతాకంపై డాక్టర్ కేఎల్ నారాయణ నిర్మిస్తున్నారు. బడ్జెట్ రూ.1500 కోట్ల నుంచి రూ.1700 కోట్లు అవుతోంది. రాజమౌళితో సినిమా అంటే దాదాపుగా మూడు సంవత్సరాలను మహేష్ బాబు కోల్పోయినట్లే. అందుకే అతని భార్య నమ్రత శిరోద్కర్ ప్రిన్స్ తో వాణిజ్య ప్రకటనలు చేయిస్తోంది. ప్రస్తుతం నమ్రతకు సంబంధించిన ఓ వార్త సామాజిక మాధ్యమాల్లో వైరలవుతోంది. నమ్రతపై విరుచుకుపడుతున్న అభిమానులు ఖాళీగా ఉండటంతో నమ్రత మహేష్ బాబును చీరల షాపుల ఓపెనింగ్ కు తీసుకువెళుతోంది. గుంటూరు కారం విడుదలైన తర్వాత నుంచి ఇప్పటివరకు ఉన్న ఖాళీ సమయంలో నమ్రత మహేష్ బాబుతో 50 వాణిజ్య ప్రకటనలను చేయించినట్లు తెలుస్తోంది. ఖాళీగావున్నాడు కదా అని చీరల షాపుల ప్రారంభోత్సవానికి తీసుకువెళుతూ ప్రిన్స్ స్థాయిని దిగజారుస్తావా? పాన్ వరల్డ్ హీరో కాబోతున్న మహేష్ బాబుతో నువ్వు చేయించేది ఈ యాడ్సా.. డబ్బులకు ఇబ్బంది లేదుగా.. ఎందుకీ ప్రయత్నాలు అంటూ నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు. ఏకంగా సూపర్ స్టార్ మహేష్ బాబును నమ్రత అమ్మకానికి పెట్టిందంటూ అభిమానులు మండిపడుతున్నారు. ఈ విషయంలో అభిమానులంతా ఏకగ్రీవంగా నమ్రతపై విరుచుకుపడుతున్నారు.

# డాక్టర్ శ్రీహరి రావు హత్య కేసు సిబిసిఐడికి బదిలీ..

● 2020లో సంచలనం కలిగించిన హత్యోదంతం. ● అవనిగడ్డ ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్ చొరవతో సిబిసిఐడి విచారణకు ఆదేశించిన ముఖ్యమంత్రి ● స్థానికంగా మరోసారి చర్చనియాంశమైన డాక్టర్ హత్య



**అవనిగడ్డ,జూలై 26 (వార్తాప్రభ) :** నాలుగేళ్ల క్రితం అవనిగడ్డ నియోజకవర్గంలో సంచలనం సృష్టించిన డాక్టర్ కోట శ్రీహరి రావు (65)హత్య కేసు విచారణను ప్రభుత్వం సీబీసీఐడీకి అప్పగించినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. నాలుగేళ్ల క్రితం ఎంతో సంచలనాత్మకంగా మారిన ఈ కేసును పోలీసులు ఛేదించలేకపోయారన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్ళగా వారు వెంటనే స్పందించి సిబిసిఐడి విచారణకు ఆదేశించారని చెప్పారు. డీజీపీ ద్వారకా తిరుమలరావు దృష్టికి తీసుకువెళ్లగా వారు సిబిసిఐడి విచారణ వేగవంతంగా జరిపిస్తామని చెప్పారని తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గ ప్రజలను ఎంతో భయభ్రాంతులకు గురిచేసిన ఈ హత్య మిస్టరీ సిబిసిఐడి వారు ఛేదిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఈ హత్య మీద చాలా ఆవేదనతో ఉన్నారని, ఈ హత్య అనంతరం అవనిగడ్డలో కొంతకాలం పాటు రాత్రి వేళ తలుపులు తీయడానికి కూడా సాహసించని పరిస్థితిని అవనిగడ్డ ప్రజలు ఎదుర్కొన్నారని అన్నారు. ఇటీవల ఎన్నికల ప్రచారానికి అవనిగడ్డ వచ్చిన పవన్ కళ్యాణ్ దృష్టికి అవనిగడ్డ ప్రజలు ప్లకార్డు ద్వారా డాక్టర్ కోట శ్రీహరిరావు హత్య కేసును తీసుకువెళ్లి విచారణ కోరినట్లు తెలిపారు. డాక్టర్ కోట శ్రీహరి రావు హత్య ప్రతి ఒక్కరి హృదయాలను ఆవేదనకు గురి చేసినప్పటికీ పోలీసులు ఎందుకు ఈ కేసును ఛేదించలేకపోయారనే అనుమానాలు, ఆవేదన ఉన్నాయన్నారు. నేర రహిత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాధన కోసం కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం దృష్టికి విషయాన్ని ఈ హత్య విషయం తీసుకు వెళ్లిన వెంటనే స్పందించి సిబిసిఐడి విచారణకు ఆదేశించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఇకముందు ఇలాంటి హత్యలు ఎక్కడా జరగడానికి వీల్లేదని, ఒకవేళ జరిగినా పోలీసులు లోతైన విచారణ చేసి నిందితులను శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా శాసనసభలో ఇదే విషయాన్ని సభ దృష్టికి తీసుకు వచ్చారని చెప్పారు. రాష్ట్రంలో నాలుగున్నర ఏళ్లుగా శాంతిభద్రతలు కరువైన పరిస్థితి పునరావృతం కాకూడదని, ఎలాంటి నేరాలు జరగకుండా శాంతి భద్రతలు నెలకొల్పేలా రాష్ట్రం ఉండాలని చంద్రబాబు చెప్పారన్నారు. డాక్టర్ కోట శ్రీహరి రావు హత్య ఎవరు చేశారు? ఎందుకు చేశారు? అనే విషయం నాలుగేళ్లుగా తేలక పోవటంతో తప్పనిసరి పరిస్థితుల్లో సిబిసిఐడి విచారణకు సీఎం చంద్రబాబు, డీజీపీ ఆదేశాలు జారీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ కోట శ్రీహరిరావు హత్య సమాచారం ఎవరి దగ్గర ఉన్నా సిబిసిఐడికి అందించి కేసు విచారణ వేగవంతంగా జరిగేలా సహకరించాలని బుద్ధప్రసాద్ కోరారు.

# పేద విద్యార్థులకు జామెంట్రీ బాక్సులు పంపిణీ

● 360 మందికి జామెంట్రీ బాక్సులు అందజేసిన ఓం శ్రీం సర్వదేవ పరంజ్యోతి మానవసేవ సమితి సభ్యులు





**విజయవాడ రూరల్,జూలై 26 (వార్తాప్రభ) :** ఓం శ్రీం సర్వదేవ పరంజ్యోతి మానవసేవ సమితి విజయవాడ వారి ఆధ్వర్యంలో శుక్రవారం మైలవరం నియోజకవర్గం, విజయవాడ రూరల్ మండలం, కొత్తూరు తాడేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో పేద విద్యార్థులకు మానవసేవా సమితి సభ్యులు జామెంట్రీ బాక్సులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ "సమాజ శ్రేయస్సే వ్యక్తిగత శ్రేయస్సు" ఉంటుందని శ్రీ భగవాన్ బోధనల ప్రకారం సమాజానికి ఉపయోగపడే వివిధ రకాల సేవలు చేస్తున్నామని తెలియజేశారు. పాఠశాలలో చదువుతు న్న 360 మంది విద్యార్థులకు జామెంట్రీ బాక్సులు అందజేశామని తెలిపారు. జామెంట్రీ బాక్సులు అందుకున్న విద్యార్థులు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ఓం శ్రీం సర్వదేవ పరంజ్యోతి మానవసేవ సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సర్వదేవ పరంజ్యోతి మానవసేవ సమితి, విజయవాడ సభ్యులతో పాటు హై స్కూలు ప్రధాన ఉపాధ్యాయులు ఎన్. కమలాకరరావు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ పట్టణ వ్యాప్తంగా అత్యంత వైభవంగా జరుగుతున్న ఆషాడమాసోత్సవాలు..

● శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో అమ్మవారికి ఆషాడసారే సమర్పించిన భక్తులు..

● కన్యకా పరమేశ్వరీ దేవస్థానంలో నేడు భక్తులకు ప్రసాదంగా కదంబం వంటకం పంపిణీ..

● కొత్తపేట శ్రీ విజయ దుర్గ అమ్మవారీ దేవస్థానంలో వైభవంగా ఆషాడ మాసోత్సవాలు..









**గుడివాడ,జూలై 26 (వార్తాప్రభ) :** పట్టణంలోని దేవాలయాల్లో ఆషాడ మాసోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఆషాడ మాస మూడవ శుక్రవారం సందర్భంగా శ్రీ శాకంబరీ దేవి అలంకరణలో అమ్మవారి భక్తులకు దర్శనమిచ్చారు. గుడివాడలో ప్రసిద్ధిగాంచిన శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న ఉత్సవంలో భాగంగా శ్రీ శాకంబరీ దేవి అలంకరణలో పార్వతి అమ్మవారు భక్తులకు దర్శనమీచ్చారు.వేద పండితులు మామిళ్ల సోమేశ్వర శర్మ పర్యవేక్షణలో అమ్మవారికి తెల్లవారుజామునండి విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్య భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. వేడుకల్లో భాగంగా శ్రీ లలితా భక్త బృందం సభ్యులు అమ్మవారికి ఆషాడ మాస సారెను సమర్పించినట్లు దేవస్థాన ఈవో షణ్ముఖ నటరాజన్ తెలియజేశారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు కదంబం ప్రసాదాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. వేడుకల్లో భక్తులు ఆత్మూరి మల్లేశ్వరరావు, తదితర భక్తులు పాల్గొన్నారు.

**శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆషాడసారే సమర్పించిన భక్తులు..** వాసవి చౌక్ వద్దగల శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆషాడ మాసోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. వివిధ రకాల పండ్లు, కాయగూరలు, ఆకుకూరల అలంకారంతో శ్రీ శాకంబరీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారికి.. శ్రీ విజయ దుర్గ భజన కోలాట సమాజం భక్తులు ఆషాడ సారేను సమర్పించారు. ఆషాడమాస మూడో శుక్రవారం సందర్భంగా అమ్మవారిని శ్రీ శాకంబరీ దేవిగా అలంకరించినట్లు దేవస్థానం కమిటీ అధ్యక్షులు జవ్వాజి గంగరాజు తెలియచేశారు. నేడు అమ్మవారికి అలంకరించిన కాయగూరలు, ఆకుకూరలతో ప్రాముఖ్యత కలిగిన కదంబం వంటకాన్ని వండి అమ్మవారికి నైవేద్యంగా అందించిన తర్వాత.. మధ్యాహ్నం 12 గంటలకు భక్తులకు ప్రసాదంగా అందిస్తామని గంగరాజు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కళ్యాణమందిర కమిటీ అధ్యక్షులు పోకురి మోహనరావు, సేవాతత్పరులు దండమూడి సీతారామస్వామి, పట్టణ వైశ్య సంఘ పెద్దలు.. పెద్ద సంఖ్యలో భక్తులు వేద పండితులు పాల్గొన్నారు.

**కొత్తపేట శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో.. శ్రీ శాకంబరీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు :** స్థానిక ఏడవ వార్డు కొత్తపేటలోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో ఆషాడమాసోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. కాయగూరలు, పండ్లు, ఆకుకూరల అలంకారంలో శ్రీ శాకంబరీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారికి వేద పండితులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పాడి పంటలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ దేవాలయంలో శాఖ మరియు ఉత్సవాల నిర్వహించినట్లు శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానం కమిటీ పెద్దలు తెలియజేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. వేడుకల్లో ఆలయ భక్త బృందం సభ్యులు, కొత్తపేట యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేరేడు కాయలు ఆశ చూపి అత్యాచారం చేయబోయాడు

● హెచ్.ముత్యాలంపాడులో ఆరేళ్ల బాలికపై వ్యక్తి అత్యాచారయత్నం

● బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు



**జి.కొండూరు,జూలై 26 (వార్తాప్రభ) :** మండలంలోని హెచ్. ముత్యాలంపాడు గ్రామానికి చెందిన నానాది శ్రీనివాసరావు(49) అదే గ్రామంలో ఆరేళ్ల బాలికకు నేరేడు కాయలు ఆశ చూపి అత్యాచార యత్నం చేశాడు.ఈ క్రమంలో బాలిక శ్రీనివాసరావు చర నుంచి తప్పించుకొని ఇంటికి చేరింది.శ్రీనివాసరావు గురువారం సాయంత్రం తన ఇంటికి వెళుతున్న క్రమంలో శ్రీనివాసరావు ను చూసి ఏడవడం మొదలు పెట్టింది. తల్లిదండ్రులు బాలికను బుజ్జగించి అడగగా అసలు విషయం తెలియజేసిం ది.దీంతో శ్రీనివాసరావు కు దేహశుద్ధి చేసిన బాధిత బాలిక తల్లిదండ్రులు జి.కొండూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శ్రీనివాసరావు ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు.మద్యానికి బానిసగా మారడంతో అతని ప్రవర్తన నచ్చక అతని భార్య తన ఇద్దరు కుమారులను తీసుకొని ఇంటి నుంచి వెళ్లిపోయింది.

# ఉత్తమ జర్నలిస్టు పురస్కారానికి ప్రభు ఎంపిక



**ఏలూరు,జూలై 26 (వార్తాప్రభ) :** తెలుగు జర్నలిస్టు సంక్షేమ సంఘం (ఆంధ్రప్రదేశ్,) తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం (తెలంగాణ) సంయుక్తంగా రెండు రాష్ట్రాల పరిధిలో ఉత్తమ తెలుగు జర్నలిస్టు లు - 2024 కు సంబంధించి వివిధ విభాగాలలో పురస్కార గ్రహీతల వివరాలను శుక్రవారం హైదరాబాదు లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పురస్కార గ్రహీతల వివరాలను తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు మిద్దెల జితేందర్ ప్రకటించారు. ఏలూరుకు చెందిన ఈపూరీస్ టి.వి 18 జర్నలిస్ట్ ఉత్తమ జర్నలిస్ట్ గా ధనియాల ప్రభుదాస్ ఎంపిక అయ్యారు.మొత్తం 40 విభాగాల్లో నిర్వాహక జర్నలిస్ట్ సంఘాలు వర్కింగ్ జర్నలిస్టుల నుండి దరఖాస్తులు కోరగా ట్రావెల్ జర్నలిజం విభాగం నందు ప్రభుదాస్ స్క్రీనింగ్ టెస్ట్ లో అర్హత సాధించారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నేషనల్ పర్మిట్ డ్రైవర్స్ సమస్యలపై మరియు త్రిపుర రాష్ట్రంలో అగర్తలాలో దసరా ప్రత్యేక వేడుకలు వంటి కథనాలకు గాను ట్రావెల్ జర్నలిస్ట్ గా రెండు తెలుగు రాష్ట్రాల పరిధిలో ఉత్తమ జర్నలిస్ట్ గా ప్రభు ఎంపిక కాబడినట్లు నిర్వాహకులు విడుదల చేసిన పత్రికా ప్రకటన ద్వారా తెలియపరిచారు. ఇక ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి 40 విభాగాలలో 41 మంది జర్నలిస్టులను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంపికైన ఉత్తమ జర్నలిస్టులకు హైదరాబాద్ రవీంద్రభారతి లో ఆగస్టులో జరిగే పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో అవార్డులను ప్రముఖ వ్యక్తులచే అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు.విలేకరుల సమావేశంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు, తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆనం చిన్ని వెంకటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గజ్జల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

● నైపుణ్యాలను మెరుగుపరచుకునేందుకు ఛాంపియన్‌షిప్‌లు దోహదం చేస్తాయి ● జిల్లా కలెక్టర్ డా. జి.సృజన ● ఘనంగా ప్రారంభమైన ఉమ్మడి కృష్ణా జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్-2024 పోటీలు

**విజయవాడ,జూలై 26 (వార్తాప్రభ) :** క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన సూచించారు. శుక్రవారం నగరంలోని పటమటలోగల చెన్నుపాటి రామకోటయ్య మునిసిపల్ ఇండోర్ స్టేడియంలో ఉమ్మడి కృష్ణా జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్-2024 పోటీలను కలెక్టర్ డా. జి.సృజన ప్రారంభించారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ విద్య ఏ విధంగా అయితే మనం జీవితంలో అభివృద్ధి పథంలో పయనించేందుకు ఉపయోగపడుతుందో అదే విధంగా క్రీడలు వ్యక్తి సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తాయని.. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. నైపుణ్యాలు మెరుగుపరచుకునేందుకు లోపాలను సవరించుకొనేందుకు ఇలాంటి ఛాంపియన్‌షిప్‌లు ఉపయోగపడతాయని.. వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చదువులతో పాటు తమ పిల్లలను క్రీడల దిశగా ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ సృజన పేర్కొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188